


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 274, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 12-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఈనెల 15న హర్యానా సీఎంగా నయాబ్ సింగ్ ప్రమాణ స్వీకారం!




ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ పటాపంచలు చేస్తూ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది.

ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ పటాపంచలు చేస్తూ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది. 90 స్థానాలకుగానూ 48 స్థానాల్లో విజయం సాధించి.. ముచ్చటగా మూడోసారి అధికారాన్ని కైవసం చేసుకున్న బీజేపీ ప్రస్తుతం

## జపాన్ సంస్థకు నోబెల్ బహుమతి

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతుల గ్రహీతల వివరాలను స్వీడన్ లోని నోబెల్ బృందం విడుదల చేస్తోంది.




ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతుల గ్రహీతల వివరాలను స్వీడన్ లోని నోబెల్ బృందం విడుదల చేస్తోంది.తాజాగా శుక్రవారం శాంతి నోబెల్ పురస్కారాన్ని జపాన్ కు చెందిన 'నిహన్ హిడాంక్యో' సంస్థకు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. ప్రపంచాన్ని

### పని చేయని ప్రభుత్వ ఉద్యోగులకు డేంజర్ బెల్స్..

## వేటు వేయాలని ప్రధాని ఆదేశం..!



- సాధారణంగా కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు సమయానికి రారు.
- ఒకవేళ వచ్చినా కానీ పని సరిగ్గా చేయరు. ప్రజలను రోజుల కొద్ది తిప్పించుకుంటారు.
- మరికొంత మంది అయితే ఏకంగా పనిని పక్కకు పెట్టి ఇతర పనులు చేసుకోవడం..గేమ్స్ ఆడటం.. ఇలా రకరకాలుగా టైమ్ పాస్ చేస్తుంటారు.

సాధారణంగా కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు సమయానికి రారు. ఒకవేళ వచ్చినా కానీ పని సరిగ్గా చేయరు. ప్రజలను రోజుల కొద్ది తిప్పించుకుంటారు. మరికొంత మంది అయితే ఏకంగా పనిని పక్కకు పెట్టి ఇతర పనులు చేసుకోవడం..గేమ్స్ ఆడటం.. మిగతా 2లో

## యాక్షన్ మొదలైంది

### మంత్రి లోకేశ్ స్ట్రాంగ్ వార్నింగ్

జగన్ జిల్లాల పర్యటనకు అనుమతి ఇస్తాం

జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుంది..

రాష్ట్రం నుంచి తరలి వెళ్లిన పెట్టుబడులను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్న మంత్రి

ఏపీకి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అంటూ ప్రశంసలు

జగన్ జిల్లాల పర్యటనకు వెళితే చట్ట ప్రకారం అనుమతి ఇస్తామని వెల్లడి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



మంగళగిరి పరిధిలోని కొలనుకొండలో కియా కార్ల షోరూమ్‌ను మంత్రి నారా లోకేశ్ ఇవాళ (శుక్రవారం) ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలకమైన వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో పక్క రాష్ట్రాలతో ఏపీ పోటీ పడాలని అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టబోమని, పక్క రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్న వారందరినీ తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన చెప్పారు. టీసీఎస్, లులూ, రిలయన్స్ వంటి కంపెనీలు ప్రస్తుతం ఏపీ వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. దానికి కారణం మన బ్రాండ్ అంబాసిడర్, ఆయన పేరే నారా చంద్రబాబు నాయుడు అని లోకేశ్ పేర్కొన్నారు. ఎక్కడి వెళ్లినా చంద్రబాబు నాయుడి రాష్ట్రం అంటున్నారని, ఆయనపై ఉన్న విశ్వసనీయత, నమ్మకం వల్లే రాష్ట్రంలోకి తిరిగి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడికి వెళ్లినా అక్కడ కనిపించే కియా కార్లు 'మేడిన్ ఆంధ్రప్రదేశ్' కావడం గర్వించదగ్గ విషయమని లోకేశ్ వివరించారు.

రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమలు

రాజధాని ప్రాంతంలో ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు పెద్ద ఎత్తున ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. సేవల రంగానికి చెందిన కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకొస్తామని ఆయన అన్నారు. రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమల నెలకొల్పుతామని అన్నారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్ సంస్థలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**జగన్ జిల్లాల పర్యటనకు అనుమతి ఇస్తాం**

మాజీ సీఎం జగన్ జిల్లాల పర్యటనకు వెళితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్మిషన్ ఇస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక రెడ్‌బుక్‌లో పేరు ఉందంటూ వైసీపీ నాయకులు వణికిపోతున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాదయాత్ర సమయంలో చెప్పినట్టుగానే భూకబ్జాలకు పాల్పడిన వారిపై, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పకుండా మిగతా 2లో

## నిధుల సాధనలో బీజేపీ, కాంగ్రెస్ విఫలం

**తెలంగాణ అంటే ఎందుకంత చిన్న చూపు.. కేంద్రానికి హరీశ్ రావు సూటి ప్రశ్న.. తెలంగాణకు నిధుల కోసం పోరాడటంలో రాష్ట్రంలో ఉ?న్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.**



హైదరాబాద్, : తెలంగాణకు నిధుల కోసం పోరాడటంలో రాష్ట్రంలో ఉ?న్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపిందని శుక్రవారం 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. 'తెలంగాణకు చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు మన రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారు. తెలంగాణకు నిధుల సాధనలో భాజపా, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయి. నిధుల కేటాయింపులో తెలంగాణ పట్ల వివక్ష ఎందుకు?. తెలంగాణ ఇతర రాష్ట్రాలతో తన హక్కును, సమానత్వాన్ని కోరుతోంది.అందుకు తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించిన నిధులు సున్నా. అదే ఆంధ్రప్రదేశ్‌కు రూ. 15,000 కోట్ల అదనపు గ్రాంట్లు కేటాయించారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధులు ఇవ్వాలి' అని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని మిగతా 2లో

## విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళతాం



హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో విద్యా రంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని,.. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు భూమి పూజ చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

కరీంనగర్ జిల్లా: హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో విద్యా రంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని,.. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మిగతా 2లో

## మరో ఇస్లామిక్ సంస్థపై కేంద్రం నిషేధం

### ఉత్తర్వులు జారీ చేసిన హోం శాఖ

కేంద్ర ప్రభుత్వం మరో అతివాద ఇస్లామిక్ గ్రూప్‌పై నిషేధం విధించింది.

హిజ్బ్-ఉత్-తహ్రీర్ అనే సంస్థ దేశంలో రహస్యంగా తీవ్రవాద, ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తోందని, అందుకే నిషేధిస్తున్నామని శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.




కేంద్ర ప్రభుత్వం మరో అతివాద ఇస్లామిక్ గ్రూప్‌పై నిషేధం విధించింది. హిజ్బ్-ఉత్-తహ్రీర్ అనే సంస్థ దేశంలో రహస్యంగా తీవ్రవాద, మిగతా 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.



ఖమ్మం జిల్లా: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రెవిన్యూ శాఖ మంత్రి మిగతా 2లో

## సాక్షి పత్రికకు నిధులు ఇవ్వడంపై విచారణ జరుపుతున్నాం



- ఒకే రోజు 60 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేయించిన ఘనత చంద్రబాబుదన్న పార్థసారథి
- మేనిఫెస్టో పేరుతో గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని దోపిడీ చేసిందని విమర్శ
- కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడిదారులు క్యూ కడుతున్నారని వ్యాఖ్య

ఒక్క రోజులోనే ప్రభుత్వ ఉద్యోగుల చేత 60 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేయించిన మిగతా 2లో

## జమ్మూలో ఈవీఎంలు మంచివేనా కాంగ్రెస్‌కు కిషన్‌రెడ్డి ప్రశ్న

హర్యానాలో ఈవీఎంల అక్రమాలు జరిగితే జమ్మూలో ఎందుకు జరగలేదని,కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాల్లో ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎందుకు రావడం లేదని కేంద్రమంత్రి,జమ్మూకశ్మీర్ ఇంఛార్జ్ కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.

సీఎం రేవంత్ రెడ్డి ముందు దానికి సమాధానం చెప్పాలి

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు.

'ఓట్లు జమ్మూలో ఒక రకంగా పోలరైజ్ అయ్యాయి. కశ్మీర్‌లో మరోరకంగా పోలరైజ్ అయ్యాయి.

హర్యానా ఎగ్జిట్ పోల్స్ రాగానే మంత్రి వర్గ కూర్పు పై రాహుల్, సోనియా దగ్గర క్యూ కట్టారు.



హైదరాబాద్:హర్యానాలో ఈవీఎంల అక్రమాలు జరిగితే జమ్మూలో ఎందుకు జరగలేదని,కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాల్లో ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎందుకు రావడం లేదని కేంద్రమంత్రి,జమ్మూకశ్మీర్ ఇంఛార్జ్ కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.తెలంగాణ బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి శుక్రవారం(అక్టోబర్11) మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.'ఓట్లు జమ్మూలో ఒక రకంగా పోలరైజ్ అయ్యాయి. కశ్మీర్‌లో మరోరకంగా పోలరైజ్ అయ్యాయి. హర్యానా ఎగ్జిట్ పోల్స్ రాగానే మిగతా 2లో

## జేసీ ప్రభాకర్‌రెడ్డితో నాకు ప్రాణహాని ఉంది



- తనకు టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి నుంచి ప్రాణహాని ఉందంటూ తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- సాక్షాత్తూ ఎస్పీ జగదీష్ సహకారంతోనే జేసీ కుట్రలు చేస్తున్నారని.. ఎన్నికల పోలింగ్ నుంచి ఇప్పటిదాకా పలుసార్లు తానను చంపేందుకు జేసీ ప్రయత్నించారని పెద్దారెడ్డి అన్నారు.
- "మా అన్న కేతిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డిని 2006లో చంపారు. అదే పద్ధతిలో నన్ను హతమార్చేందుకు జేసీ కుట్రలు చేస్తున్నారు. మిగతా 2లో

# విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళతాం

రెసిడెన్షియల్ పాఠశాలకు భూమి పూజ చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థి నాయకుడిగా మీ అందరి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానని, విద్యా , వైద్యం , టూరిజం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన అన్నింటిపై దృష్టి సరించామని చెప్పారు. జీవో 190 ద్వారా నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ఏర్పాటు చేశామన్నారు. నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకునేల భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ వివిధ విద్యా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామిని అయ్యానని మంత్రి పొన్నం తెలిపారు. రాష్ట్రంలో 25 వేల పాఠశాలలకు రూ.1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, స్కూల్స్‌కు ఉచిత విద్యుత్, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ సిబ్బందికి జీతాలపై ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు19 వేల ప్రమోషన్‌లు, 35 వేల బదిలీలు చేశామని, డీఎస్సీ ద్వారా 10 వేల మందికి నియామక పత్రాలు అందించామని చెప్పారు. గురుకులలో మెస్ బకాయిలు చెల్లించడంతో పాటు, అద్దె బకాయిలు కూడా చెల్లిస్తున్నామని, రూ. 5 వేల కోట్లతో ఈ పాఠశాలల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.180 కోట్లతో ఒక్కో పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరంలోపు ఈ పాఠశాల భవనం నిర్మాణం పూర్తి చేస్తామని, అన్ని రకాల వాతావరణానికి తగిన విధంగా ఈ భవన నిర్మాణం జరుగుతుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. అన్ని రకాల వసతులు అంతర్జాతీయ స్థాయిలో కల్పించి తీర్చిదిద్దుతామన్నారు. ఈ ప్రాంతం అంతా ఎడ్యుకేషన్ హబ్‌గా మారాలని.. కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్ ఆ రోజులోనే తెచ్చామని చెప్పారు. ఇన్నోవేషన్ పార్క్ త్వరలోనే భూమి పూజ కార్యక్రమం ఉంటుందని, బస్వపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్రంకు స్థల పరిశీలన చేశామని, త్వరలోనే భూమి పూజ కార్యక్రమం చేసుకుంటామన్నారు. సర్వాయి పేటలో టూరిజం హబ్, ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి రూ. 37 కోట్లు కేటాయించుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# మరో ఇస్లామిక్ సంస్థపై కేంద్రం నిషేధం

ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తోందని, అందుకే నిషేధిస్తున్నామని శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం-1967 కింద ఈ సంస్థపై నిషేధం విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. హిజ్బ్-ఉత్-తహ్రీర్ 7 దశాబ్దాలుగా ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగిస్తూ యువతను తీవ్రవాదం వైపు మళ్లిస్తోందని కేంద్రం ప్రభుత్వం పేర్కొంది. జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాలతో ఇస్లామిక్ రాజ్యస్థాపనే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తోందని, అందుకే ఇకపై దేశంలో ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగకుండా నిషేధం విధిస్తున్నామని సదరు నోటిఫికేషన్‌లో కేంద్ర హోం శాఖ పేర్కొంది.

### హిజ్బ్-ఉత్-తహ్రీర్‌పై కేంద్ర హోం శాఖ ప్రధాన ఆరోపణలు:

1953లో జెరుసలేంలో ప్రారంభమైన హిజ్బ్-ఉత్-తహ్రీర్ ఇస్లామిక సంస్థ దేశంలో దారితప్పిన యువతను తమ గుప్పిట్లో పెట్టుకుని వారిలో ఉగ్రవాద భావజాలాన్ని పెంపొందిస్తోంది.పలు సోషల్ మీడియా వేదికలు, రహస్య యాప్‌లు, స్పెషల్ మీటింగ్స్ ద్వారా యువతను ఈ గ్రూపులో చేర్చుకుని వారిని జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాల వైపు మళ్లిస్తోంది.ఉగ్రవాద కార్యకలాపాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా నడుస్తున్న ప్రభుత్వాలను కూలదోయడమే టార్గెట్‌గా పనిచేస్తోంది.4. దేశంలోని అనేక ప్రాంతాల్లో హింసాత్మక చర్యలకు పాల్పడిన హిజ్బ్-ఉత్- తహ్రీర్ భద్రతకు ముప్పుగా మారుతోంది.ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఇంతకుముందు కూడా అనేక ఇస్లామిక్ గ్రూప్‌లపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. దక్షిణ భారత దేశం కేంద్రంగా ఇస్లామిక్ కార్యకలాపాలు నడుపుతున్న పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ), జమ్మూ కశ్మీర్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న జమాత్-ఏ-ఇస్లామి వంటి సంస్థలపై ఇప్పటికే కేంద్రం బ్యాన్ విధించింది.

# సాక్షి పత్రికకు నిధులు ఇవ్వడంపై విచారణ జరుపుతున్నాం

ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదని ఏపీ గృహ నిర్మాణ, సమాచార, పౌర సరఫరాల శాఖ మంత్రి పార్థసారథి కొనియాడారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో ఈరోజు ఆయన తన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం అన్నింటి పైనా పార్టీ రంగులు, బొమ్మలు వేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కాపాడుతోందని చెప్పారు. మేనిఫెస్టో పేరుతో గత ప్రభుత్వం దోపిడీ చేసిందని... ఐదేళ్ల పాలనలో రూ. 10.50 లక్షల కోట్ల అప్పు చేసిందని పార్థసారథి తెలిపారు. అవినీతిని వ్యవస్థీకృతం చేశారని దుయ్యబట్టారు. లబ్ధిదారులకు ఇచ్చే గృహ నిర్మాణ వ్యయాన్ని రూ. 2.50 లక్షల నుంచి రూ. 1.80 లక్షలకు తగ్గించింది కూడా గత ప్రభుత్వమేనని విమర్శించారు. సాక్షి పత్రికకు గత ప్రభుత్వం నిధులు ఇవ్వడంపైనా... ప్రభుత్వ ప్రకటనలను సాక్షికి మాత్రమే ఇవ్వడంపైనా విచారణ జరుపుతున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొచ్చి లక్షల మందికి ఉపాధిని కల్పించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. పెట్టుబడిదారులు ఏపీకి క్యూ కడుతున్నారని చెప్పారు.

# పని చేయని ప్రభుత్వ ఉద్యోగులకు డేంజర్ బెల్స్.. వేటు వేయాలని ప్రధాని ఆదేశం..!

ఇలా రకరకాలుగా టైమ్ పాస్ చేస్తుంటారు. ఇలాంటి ఘటనలు మనం నిత్యం చూస్తేనే ఉన్నాం. ఇది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో జరిగే తీరు. అలాగే కొంత మంది లంచాలకు పాల్పడుతుంటారు. లంచం లేనిదే ఏ పనిని ప్రారంభించరు.అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తీరు పై ప్రధాని నరేంద్ర మోడీ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. అవినీతి పరులు, పని చేయని అధికారులపై వేటు వేయాలని యూనియన్ సెక్రటరీలను పీఎం మోడీ ఆదేశించారు. రూల్స్ ప్రకారం.. వారి పని తీరును మూల్యాంకనం చేయాలని సూచించారు. అంచనాలు అందుకోని వారికి సీసీఎస్ రూల్స్ లోని ఫండమెంటల్ రూల్ 56(జే), రూల్ 48 ప్రకారం.. రిటైర్మెంట్ ఇచ్చేయాలని ఆదేశించారు ప్రధాని నరేంద్ర మోడీ. వీరికి 3 నెలల నోటీసు లేదా వేతనం ఇస్తారు. ఈ రూల్స్ అమలులోకి వచ్చాక ప్రభుత్వం 500 మందిని ఇంటికి పంపేసింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ సెక్రటరీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారనీ, పనితీరు సరిగా లేని లేదా అవినీతి పాలిత ప్రభుత్వ ఉద్యోగులపై నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.సోమవారం కేంద్రమంత్రి, సెక్రటరీలతో జరిగిన సమావేశంలో, ప్రధాని మోదీ %జఖూ% (పెన్షన్) నిబంధనల ఫండమెంటల్ రూల్ 56 (జె)ను ప్రస్తావించారు. ఈ నిబంధన ప్రకారం, సబంధిత అధికారులకు ఆ ఉద్యోగి, ప్రజల ఆసక్తికి అనువుగా లేరని భావిస్తే, ఆ ఉద్యోగి రాజీనామా చేయాలి.ఢిల్లీ వర్గాల ప్రకారం, రాజీనామా చెయ్యాల్సిన ఉద్యోగికి కేంద్రం మూడు నెలల నోటీస్ లేదా ఆ కాలానికి సరిపడే వేతనాన్ని, అలవెన్సులను అందించాలని కూడా నిర్ణయించింది. ఈ సమావేశం హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాల తర్వాత జరిగింది.రూల్ 56 (జె) ప్రకారం, 55 ఏళ్లు పైబడిన ఉద్యోగులు లేదా 30 సంవత్సరాలు పూర్తి చేసినవారు ప్రభావితమవుతారని తెలుస్తోంది. నియామక సంస్థల అధికారం, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగిని రిటైర్ చేయవచ్చని రూల్ 48 చెబుతోంది. రిటైర్ అయిన వారు ఈ నిర్ణయాన్ని కోర్టులో సవాల్ చేయవచ్చు. ఇప్పటివరకు 500 కంటే ఎక్కువ మంది ఉద్యోగులను ఈ రూల్ కింద బలవంతంగా రిటైర్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ పనితీరు చూపించాల్సిన అవసరం ఉందనీ, ప్రజల సమస్యలను పరిష్కరించాలనీ ప్రధాని మోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారని తెలిసింది. ఉన్నతాధికారుల ప్రస్తుత స్క్రీనింగ్ ప్రక్రియను కూడా సవరణ చేయబోతున్నారని తెలిసింది. ఇది ఉద్యోగుల ర్యాంక్‌పై కాకుండా సెట్ చేసిన ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది.సమావేశంలో, "మంచి పాలన, అభివృద్ధి పనులకు" ప్రోత్సాహం లభిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. హర్యానాలో బీజేపీ విజయం, జమ్మూకాశ్మీర్ చరిత్రలోనే ఉత్తమ ప్రదర్శనను బీజేపీ ఇవ్వడంతో ఆ సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారని తెలిసింది.ప్రధానమంత్రి మోదీ, ఉన్నతాధికారులు, మంత్రులు ప్రజా ఫిర్యాదులను సమగ్రంగా, వేగంగా పరిష్కరించాలని కోరారు. అలాగే, ప్రతి వారం ఒకరోజు ఈ ఫిర్యాదులను పరిష్కరించేందుకు కేటాయించాలని సెక్రటరీలకూ, ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని మంత్రులనూ ఆదేశించారు.

### ఈనెల 15న హర్యానా సీఎంగా నయాబ్ సింగ్ ప్రమాణ స్వీకారం!

ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో అక్టోబర్ 15న హర్యానాలో నాయబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈనెల 15న పంచకులలో సీఎంగా నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం పంచకులలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. అయితే ఆ రోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందుబాటులో ఉంటారో లేదో అనేది తెలియాల్సి ఉందని, ఆయన ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు.హర్యానా ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పంచకుల డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన 10 మంది సభ్యులతో కూడిన అధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో పంచకుల అదనపు డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ కూడా సభ్యులుగా ఉంటారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టీవీఎస్ఎన్ ప్రసాద్ గురువారం జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల్లో తెలిపారు.కాగా ఈ ఏడాది మార్చిలో మనోహర్ లాల్ ఖట్టర్‌ను తప్పించి నయాబ్ సింగ్ సైనీని సీఎం చేసిన విషయం తెలిసిందే. సైనీ నేతృత్వంలోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది బీజేపీ... మరోసారి బీసీ నేత అయిన ఆయనకే రాష్ట్ర పగ్గాలను అప్పగించనుంది అధిష్టానం. ముఖ్యమంత్రితోపాట మరికొందరు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొననున్నట్లు సమాచారం.




# జపాన్ సంస్థకు నోబెల్ బహుమతి

అణ్వాయుధ రహితంగా మార్చేందుకు విశేష కృషి చేసినందుకు గాను జపాన్ కు చెందిన నిహన్

# యాక్షన్ మొదలైంది

తీసుకుంటామని అన్నారు. అలాంటి వారిని విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్నారని, ఫేక్ ప్రచారం చేసేవాళ్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి వార్నింగ్ ఇచ్చారు. ఫేక్ ప్రచారం చేసేవారిపై చర్యల విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరంలేదని అన్నారు. వైసీపీ నాయకులకు మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. చట్టాన్ని ఉల్లంఘించి, ప్రజలను ఇబ్బంది పెట్టిన అధికారులు, వైసీపీ నాయకులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని రెడ్ బుక్ చూపించి గతంలో చెప్పామని, ఈ మేరకు యాక్షన్ మొదలైందని ఆయన హెచ్చరించారు.బ్లూ, గుడ్ బుక్ అంటున్న వైసీపీ నాయకులు తనను చూసి ఇన్‌స్పైర్ అయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, బ్లూ బ్యాచ్ ఆగడాలతో కంపెనీలకు ఇబ్బంది అనిపిస్తే ఎంతటి వారినైనా క్షమించమని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో తరలిపోయిన అన్ని కంపెనీలు మళ్లీ తీసుకొస్తామని చెప్పారు. రాయలసీమ(%ఘుఝశ్రీఖంవవఘు%) తయారీ, ఉత్తరాంధ్ర సేవా రంగాలకు కేంద్రాలుగా మారతాయని తెలిపారు. పరిపాలన మాత్రం ఒకే చోట జరుగుతుందని, అభివృద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకు విస్తరింపజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రెడ్ బుక్ యాక్షన్ మొదలైందని చట్టాన్ని ఉల్లంఘించి ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వాళ్లపై కఠిన చర్యలు ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌కు రెడ్ బుక్‌లో తమ పేరు ఉందో లేదో అనే కంగారు ఉందని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. యాక్షన్ అయితే అనివార్యమని, వైసీపీ వాళ్లు ఏ పుస్తకం పెట్టుకున్నారో వాళ్లకే స్పష్టత లేదని.. కానీ తన నుంచీ ఇన్స్పైర్ అయ్యారని అర్థమైందన్నారు. రాయలసీమ తయారీ రంగానికి, ఉత్తరాంధ్ర సేవా రంగానికి కేంద్రాలుగా మారనున్నాయని, పరిపాలన ఒకే దగ్గర ఉండాలి, అభివృద్ధి వికేంద్రీకరణ అన్ని ప్రాంతాలకు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఇప్పుడిప్పుడే పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని, బ్లూ బ్యాచ్ ఆగడాల వల్ల పరిశ్రమల స్థాపనకు ఇబ్బంది అనిపిస్తే ఎంతమాత్రం ఉపేక్షించమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. వరదల్లొస్తే జగన్‌లా పరదాలు కట్టుకునట్లు.. సీఎం చంద్రబాబు అండ్ టీమ్ ఇంట్లో కూర్చోలేదన్నారు. మాజీ సీఎం జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుందని ఎద్దేవా చేశారు. గతంలో ఇలానే ఆత్మలతో మాట్లాడి కియా తమ ఘనతే అన్నారని, ఇప్పుడు టీసీఎస్ గురించి ఏ ఆత్మతో మాట్లాడారని ప్రశ్నించారు. జగన్ హయాంలో తరిమేసిన పరిశ్రమలన్నీ మళ్లీ తెస్తున్నామని.. ఇందుకు లూలూ, అశోక్ లైల్యాండ్ లే ఉదాహరణ అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.కాగా రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రి లోకేశ్ ఇటీవల ముంబైలో టాటా సన్స్ బోర్డు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇంకోవైపు.. హీరానందానీ సంస్థల డైరెక్టర్ హర్ష్ హీరానందానీతో సమావేశం అయినట్లు నారా లోకేశ్ ప్రకటించారు. రాయలసీమలో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు, విశాఖలో గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్‌లకు ఉన్న అవకాశాలపై చర్చించానని లోకేశ్ పేర్కొన్నారుకాగా గత వైసీపీ ప్రభుత్వం ప్రచార పిచ్చితో రేషన్ కార్డులను కూడా తమ పార్టీ రంగులతోనే నింపేసింది. వాటిపై ఒకవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి, మరోవైపు జగన్ బొమ్మలు ముద్రించి లబ్ధిదారులకు పంపిణీ చేసింది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు అవుతున్నా ఇప్పటికీ ఆ కార్డులపైనే రేషన్ సరుకులు సరఫరా చేస్తున్నారు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పాత రేషన్‌కార్డులను తొలగించి కొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త రేషన్‌కార్డుల రూపకల్పనపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కసరత్తు చేస్తోంది.

## జమ్మూలో ఈవీఎంలు మంచివేనా

# కాంగ్రెస్‌కు కిషన్‌రెడ్డి ప్రశ్న

మంత్రి వర్గ కూర్పు పై రాహుల్, సోనియా దగ్గర క్యూ కట్టారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ చేసే అవకాశం లేదు.ఆర్టికల్ 370పై కాంగ్రెస్ మాట్లాడే ధైర్యం చేయడం లేదు. జమ్మూ కశ్మీర్‌లో ఆరుగురు కాంగ్రెస్ నుంచి గెలిస్తే ఆ ఆరు మంది ముస్లింలే.బీజేపీ నుంచి గెలిచిన 29 మంది హిందువులే. 19 మంది కొత్తవాళ్ళు. భద్రత విషయంలో కేంద్రప్రభుత్వ విధానంలో మార్పు లేదు. జమ్మూలో టెర్రరిజం పై మరింత జాగ్రత్తగా ఉంటాం. జమ్మూలో సరిహద్దు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుంది. ఈ ఎన్నికల్లో ఒక్క రాయి విసిరిన సంఘటన జరగలేదు.భారతదేశంలో పాకిస్థాన్ ఐఎస్ఐ యాక్టివిటీ తగ్గింది.పెద్ద నోట్ల రద్దుకు పాకిస్తాన్‌లో దొంగ నోట్ల ముద్రణ ఒక కారణం. పాకిస్తాన్‌కు ఇతర దేశాల మద్దతు లేకుండా చేయడంలో భారత్ సక్సెస్ అయ్యింది.ఒక్క చైనా మాత్రమే పాకిస్తాన్‌కు మద్దతు పలుకుతోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు.

బెదిరింపులకు దిగుతారా?

మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయొచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే ముగురునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ప్లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు.

మురుగునీరు ఏం చేస్తారు?

ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. మూసీలో కలిసే మురుగునీరు ఏం చేస్తారో ముందు సమాధానం చెప్పాలని సీఎంను డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల మురుగునీరు వచ్చి మూసీలోనే కలుస్తోందని తెలిపారు. దీనిపై సీఎం ముందుగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తనను సంప్రదించారని వస్తున్న వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. తనను ఇప్పటివరకూ ఎవరూ సంప్రదించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

మాకే ఓట్లు..

ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ ఎన్నికలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 98శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయని కిషన్ రెడ్డి చెప్పారు. కశ్మీరీ పండిట్లు మెత్తం తమకే ఓట్లు వేశారని చెప్పారు. ఆర్టికల్ 370రద్దు ఓ చరిత్ర అని, దాన్ని తిరిగి తీసికొని వచ్చే అవకాశమే లేదన్నారు. చిన్న ఘటనా చోటు చేసుకోకుండా 60 శాతం ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. ఫేక్ నోట్లు నియంత్రించామని, టెర్రరిజాన్ని అరికట్టగలిగామని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఐఎస్ఐపై కఠిన చర్యల కారణంగానే ఇదంతా జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారు. జార?ండ్‌లో జరిగే ఎన్నికల్లోనూ తామే గెలవబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టామని, చైనా ఆహారం, ఆయుధాలు పాకిస్థాన్‌కు ఇస్తోందని మండిపడ్డారు. కాశ్మీర్‌లో పాక్ ఆటలు ఇకపై సాగనివ్వమని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

# జేసీ ప్రభాకర్‌రెడ్డితో నాకు ప్రాణహాని ఉంది

అనంతపురం: తనకు టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి నుంచి ప్రాణహాని ఉందంటూ తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సాక్షాత్తూ ఎస్పీ జగదీష్ సహకారంతోనే జేసీ కుట్రలు చేస్తున్నారని.. ఎన్నికల పోలింగ్ నుంచి ఇప్పటిదాకా పలుసార్లు తానను చంపేందుకు జేసీ ప్రయత్నించారని పెద్దారెడ్డి అన్నారు."మా అన్న కేతిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డిని 2006లో చంపారు. అదే పద్ధతిలో నన్ను హతమార్చేందుకు జేసీ కుట్రలు చేస్తున్నారు. జేసీ గూండాలకు ఎస్పీ జగదీష్ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. నాపై ఇప్పుడు మూడు హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఎన్నికల సమయంలో సిట్ విచారణ చేసిన ఘటనలపై మళ్లీ కేసులు ఎందుకు నమోదు చేశారో ఎస్పీ జగదీష్ సమాధానం చెప్పాలి" అని కేతిరెడ్డి పెద్దారెడ్డి డిమాండ్ చేశారు.కాగా, యాడికి మండలంలో జేసీ ముఠా బరితెగించింది. స్థానికులను భయకంపితులను చేసింది. చంపుతామంటూ పలువురు వైఎస్సార్ సీపీ నేతలను బెదిరించడమే కాకుండా ఓ నాయకుడిని కిడ్నాప్ చేసింది. యాడికి మండలంలో త్వరలో 4 వైన్ షాపులు ఏర్పాటు కానున్నాయి. వాటికి సంబంధించి లైసెన్సుల కోసం యాడికి మండల కేంద్రం నుంచి ఎంపీటీసీ సభ్యుడు రామ్మోహన్, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, వైఎస్సార్ సీపీ నాయకుడు బాలిరెడ్డి, రాయలచెరువు గ్రామానికి చెందిన జానా దరఖాస్తు చేసుకున్నారు. దీన్ని జీర్ణించుకోలేని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన ముఠాను ఉసిగొల్పారు.ఆయన ఆదేశాలతో గురువారం మధ్యాహ్నం టీడీపీ నేత, మాజీ ఎంపీపీ రంగయ్య, టీడీపీ మండల కన్వీనర్ రుద్మనాయుడు, పరిమి చరణ్ ఆధ్వర్యంలో వంద మందితో కూడిన పచ్చ ముఠా రంగంలోకి దిగింది. యాడికి మండలకేంద్రానికి చేరుకుని ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ ఇంటి తాళాలను పగుల గొట్టింది. వైఎస్సార్ సీపీ నాయకుడు బాలిరెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఆయనతో పాటు కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురి చేసింది.మద్యం షాపు కోసం చేసిన దరఖాస్తును విరమించుకోవాలని వార్నింగ్ ఇచ్చింది. ఎంపీటీసీ సభ్యుడు రామ్మోహన్ ఓ టీ స్టాల్ వద్ద ఉన్నాడని తెలుసుకుని అక్కడికే వెళ్లింది. 'ఒరేయ్ నీకు ఎన్ని గుండెల్రా.. మా ప్రభుత్వంలో మద్యం షాపుల కోసం టెండర్లు వేస్తావా.. వాటిని విరమించుకోకపోతే చంపుతాం' అంటూ బెదిరించింది. టెండర్ రసీదులు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఇంటి వద్ద ఉన్నాయని చెబుతుండగానే స్కార్పియో వాహనంలో రామ్మోహన్‌ను పచ్చ నేతలు ఎక్కించుకెళ్లారు.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి విషయాన్ని తాడిపత్రి డీఎస్పీ, జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి తెలియజేశారు. ఈ క్రమంలో ఎస్పీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన యాడికి సీఐ ఈరన్న తన సిబ్బందితో టీడీపీ శ్రేణులను వెంబడించారు. రాయలచెరువు వద్ద వారి వాహనాన్ని ఆపి రామ్మోహన్‌ను కాపాడారు.

# నిధుల సాధనలో బీజేపీ, కాంగ్రెస్ విఫలం

మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాలకు తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి చూపడంపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది.. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరు కాగా.. తెలంగాణకు మాత్రం దక్కింది గుండు సున్నా అన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని మేము ఎప్పటికీ సహించేవాళ్లం కాదన్నారు.ఎప్పటికైనా ఇంటిపార్టీ బీఆర్ఎస్సే తెలంగాణకు రక్షణ కవచం అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై ఇప్పటికైనా ఆ పార్టీలు స్పందించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరోసారి మెండిచేయి చూపిందని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ట్విటర్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. మొదట్నుంచీ కేంద్రానికి తెలంగాణ అంటే చిన్నచూపే అని హరీశ్ రావు అన్నారు.కేంద్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాల వేడుకల నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ.100 కోట్లు ఇచ్చిందని, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం గుండు సున్నా మిగిల్చిందని హరీశ్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 8మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయీ సాధించలేకపోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంపీలూ నిధుల కేటాయింపుపై మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే లోక్‌సభలో బీఆర్ఎస్ ఉంటే రాష్ట్రానికి అన్యాయం జరిగేది కాదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లోనూ తెలంగాణకు సున్నా కేటాయింపులు చేశారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఆ సమయంలోనూ తెలంగాణ ఎంపీలు నోరు మెదపలేకపోయారని ఆయన ఆగ్రహించారు.ఆంధ్రప్రదేశ్‌కు అడిషనల్ గ్రాంట్ కింద రూ.15,000 కోట్లను ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిందని, కానీ తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేశారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీకి ఇచ్చారని తమకు బాధలేదని, కానీ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందనేదే తమ ఆవేదన అని చెప్పుకొచ్చారు. నిధుల కేటాయింపులో కేంద్రం మొదట్నుంచీ తెలంగాణకు మొండి చెయ్యే చూపిస్తోందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. తమ రాష్ట్రం పట్ల ఇంత వివక్ష ఎందుకంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలని, హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన

పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో రూ. 657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందని చెప్పారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని మంత్రి పొంగులేసి విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10 వేల 6 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్క వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. అంతర్జాతీయ స్టా అండ్ తో ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన స్కూల్ ఈ ప్రభుత్వం నిర్మాణం చేయబోతోందని అన్నారు. గత ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 300 కోట్లతో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిందన్నారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందని.. ప్రవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం ఆయా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆంథోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం ఆయా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆంథోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.కాగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఇవాళ మధ్యాహ్నం.2 గంటలకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లోని కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడనున్నారు. ఇందుకోసం కొందుర్గు శివారులోని సర్వే నంబర్ 109లో 20 ఎకరాలు కేటాయించారు. సీఎం రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శశాంక, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనులను పర్యవేక్షించారు.

## శంకరశాస్త్రికి ఘన సత్కారం



**కాత్రేనికోన అక్టోబర్ 11 ( అఖండ భూమి ):** కాత్రేనికోన పంచాయతీ పరిధిలోని చింతలమెరక మెయిన్ రోడ్ చెంతన నూతనంగా నిర్మించిన శ్రీ విజయలక్ష్మి దుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గ్రామ పురోహితులైన బ్రహ్మశ్రీ ఆకొండి శంకర శాస్త్రిని గ్రామస్తులుశుక్రవారం ఘనంగా సన్మానించారు. నూతన వస్త్రాలు, బంగారు ఉంగరాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు కముజు లక్ష్మీ రమణారావు, వనసర్ల సూర్య పవన్, చల్లంగి రవి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**వేపాడ, అక్టోబర్ 11 (అఖండభూమి):** మండలంలోని నీలకంఠ రాజపురం సెక్టార్లోగలబల్లంకి1, 2,3, బానాది1,2,3, ఎం.సింగవరం,నల్లబెల్లి 1,2, చలుమూరువాని పాలెం, నీలకంఠ రాజపురం1,2, ఏ. డబ్ల్యు .సి.ఎస్, జమ్మాదేవిపేట,భర్తవానిపాలెం, చినగుడి పాల,భోజంకివా నిపాలెం గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఆయా కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయా కేంద్రాల్లో బాలికలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఆడపిల్లను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం,చదవనిద్దాం,ఎదగనిద్దాం,ఆడబిడ్డలే దేశానికి గర్వకారణం అనే నినాదాలతో గ్రామంలోని పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ సిబ్బంది మాట్లాడుతూ ఆడపిల్లలకు విద్య చాలా ముఖ్యమని, విద్య ద్వారా ఏదైనా సాదించవచ్చన్నారు. అదేవిదంగా విద్యతో పాటుగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం పట్ల బాలికలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

### వల్లంపూడి ఎస్సై బొడ్డ దేవి హితవు



**వేపాడ అక్టోబర్ 11 (అఖండభూమి):** నేటి సమాజంలో ఆడపిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వల్లంపూడి ఎస్సై బొడ్డ దేవి హితవు పలికారు.మండలంలోని సోంపురం గ్రామంలో ఆడపిల్లలు, మహిళలపై పెరిగిపోతున్న అరాచకాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈవ్ టీజింగ్ ఎవరు పాల్పడినా క్షమార్హం కాదని పోలీస్ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై దేవి హెచ్చరించారు. టీనేజీ అమ్మాయిలు అబ్బాయిల మోసాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటువంటి సంఘటనలు ఎక్కడ జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని ఎస్సై బొడ్డ దేవి కోరారు.

## పవిత్ర సాయి షోరూం నందు బంపర్ ఆఫర్లు




**యర్రగొండపాలెం అక్టోబర్ 11 (అఖండభూమి):** ఎర్రగొండపాలెం మార్కాపురం రోడ్డు లో గల ఆంధ్ర బ్యాంకు ఎదురుగా పవిత్ర సాయి షోరూం నందు అతి తక్కువ డౌన్ పేమెంట్ తో బండ్లు ఇవ్వబడుతున్నాయి అమౌంట్ ప్రైస్ ని బట్టి బహుమతులు ఉచితంగా ఇవ్వబడును బజాజ్ ఫైనాన్స్ కస్టమర్లకు 100% రాయితీ ఇవ్వబడును ఏ వాహనాలు ఎక్స్చేంజ్ పై బోనస్ 2000 అదనంగా పొందుతారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9440355913

## నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా 9 వ రోజు మహిషాసుర మర్దినీ దేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**నర్సీపట్నం, అక్టోబర్-11( అఖండ భూమి ):** నర్సీపట్నం మున్సిపాలిటీలో స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీస్ వెనుకవైపు గల రామారావు పేట నందు దసరా ఉత్సవాల్ల సందర్భంగా నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా ఇక్కడ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం తో పాటు నిర్వహింపబడుతున్న కార్యక్రమాలు అన్ని పి. నాగమణి( కారం మిల్లు ఓనర్) ఆధ్వర్యంలో అతి వైభవంగా నిర్వహించబడుతున్నట్లుగా కమిటీ సభ్యులు తెలియపరచడం జరిగింది. ఇక్కడి ఉత్సవ కార్యక్రమాలు భాగంగా ప్రతిరోజు అమ్మవారికి భక్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమార్చనలు తోపాటు భక్తిశ్రద్ధలుగా పూజా కార్యక్రమం చేయడం వంటివి చేస్తున్నారు. భవాని మాల ధారణ చేసిన భక్తులు ఇక్కడ ప్రతిష్ట గావించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసేవారిగా కనిపించడం జరుగుతుంది. నవరాత్రులలో భాగంగా9 రోజు అమ్మవారు మహిషాసుర మర్ధిని దేవిగా అలంకరణగా అవతరించడంతో భక్తులు తరించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల నిర్వాహకులు పి.నాగమణి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు భారీ అన్నదాన సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నట్లుగా తెలియపరిచారు. అలాగే అమ్మవారి నిమజ్జనం కార్యక్రమం ఆదివారం ఊరేగింపుగా జరిపి నిమజ్జనం కార్యక్రమం ఉంటుందన్నట్లుగా కూడా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. నాగమణి( కారం మిల్లు ఓనర్), కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ మహిళలు, భవాని మాల ధారణ భక్తులు, పలువురు పెద్దలు పాల్గొనడం జరిగిందన్నట్లుగా తెలియపరిచారు.

### నూకాంబికా అమ్మవారి ఆలయంలో

## సామూహిక కుంకుమ పూజలు





**ఆలమూరు అక్టోబర్ 11 (అఖండభూమి):** ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయంలో మహర్నవమి సందర్భంగా శుక్రవారం నాడు సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## రాజీవ్ నగర్ లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

### వార్డు సభ్యులు బి. సురేంద్ర కుమార్ డిమాండ్



**పత్తికొండ అక్టోబర్ 11( అఖండ భూమి):** రెవిన్యూ డివిజనల్ కేంద్రమైన పత్తికొండ పట్ట ణంలో కర్నూలు రోడ్డు లోని రాజీవ్ నగర్ లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ ఒకట వ వార్డు సభ్యులు బి. సురేంద్ర కుమార్ డి మాండ్ చేశారు.శుక్రవారం వార్డు మెంబర్ బి సురేంద్ర కుమార్ ఆకాలనీ వాసులుతో కల సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ నగర్ లో ప్ర జలు విద్యుత్ స్తంభాలు లేక చాలా అవస్థ లు పడుతున్నారన్నారు. విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో కాలనీ అంధకారంలో ఉంద ని,రాత్రి సమయాలలో విషసర్పాలు తిరు గుతున్నాయని ,విషసర్పాలకు భయపడి బిక్కుబిక్కుమంటూ ఆకాలనీ వాసులు జీవిస్తున్నారని ఆయన అన్నారు విద్యుత్ విద్యుత్ స్తంభాలు కావాలని వార్డు సభ్య లు డిమాండ్ మేరకు గతంలో రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉన్నప్పుడు , గ్రామ పంచాయతీ సమావేశంలో తీర్మానం చేసారని ,ఆయన బదిలీపై వెళ్లి కూడా ఒక టిన్నర సంవత్సరం అవుతుందని తెలిపా రు. ప్రతి గ్రామ పంచాయతీ సమావేశంలో, సమావేశం దృష్టికి తీసుకెళ్లిన ఇంచార్జి గ్రా మ కార్యదర్శి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.రాజీవ్ నగర్ లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానిక విద్యుత్ అధికారుల కు కూడా సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించామని అయిన ఎలాంటి స్పందన లేదని తెలిపా రు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా గ్రామ పం చాయతీ, విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే ఆ కాలనిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆ యన హెచ్చరించారు.ఈ సమావేశంలో మోహన్, ఆ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి మహూత్సవాలు



టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు





**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 11 (అఖండభూమి):** మండలంలో దేవి శరన్నవరాత్రి మహూత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం కొయ్యూరు కొండపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయం, సింగవరం గ్రామంలో గల దుర్గమ్మ ఆలయం, రేవళ్ల గ్రామంలో వెలసిన శాంతి దుర్గ ఆలయం, ఎం మాకవరంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ నవరాత్రి మహూత్సవ మండపం వద్ద ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. 9వ రోజు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కొయ్యూరు కనకదుర్గ ఆలయంలో లక్ష కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎం వి వి ప్రసాద్, కమిటీ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, చిన్న టీటీడీ ధర్మ ప్రచారకర్త పద్మరాజు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వరహగిరి కృష్ణశర్మ లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సింగవరం ఆలయంలో అర్చకులు శ్రీరామచంద్రమూర్తి శర్మ, సత్యానంద శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. దుర్గమ్మ ఆలయ ధర్మకర్త జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, భవాని భక్తులు చిరంజీవి నాగేశ్వరరావు చిన్న తదితరులు చేతుల మీదుగా భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. కొయ్యూరు దుర్గమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. అలాగే ఎం మాకవరం గ్రామంలో దుర్గమ్మకు గ్రామస్తులంతా భారీ సారెను డప్పు వాయిద్యాలతో ఊరేగించి అమ్మవారికి సమర్పించారు.

## రామరాజుపాలెం లో దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో వైభవంగా కోలాటాలు



### అమ్మవారి శోభాయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి గురు భవాని సెగ్గే సూరిబాబు



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా పి మాకవరం పంచాయతీ రామరాజుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిత్యం భక్తి భావం పెంపొందించే గీతాలను మహిళలు ,చిన్నారులు ఆలపిస్తున్నారు. గత ఎనిమిది రోజుల నుండి వివిధ రూపాల్లో భక్తి గీతాలు , కీర్తనలు,తో ఈ ప్రాంతమంతా మారుమోగుతుంది. ప్రతిరోజు కనకదుర్గమ్మ సన్నిధిలో ఉత్సాహంగా కోలాటాలు నృత్యాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా గురుభవాని సెగ్గే సూరిబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే ఈ ఏడాది కూడా అమ్మవారికి అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతోపూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు .దసరా రోజున భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు సాయంత్రం నాలుగు గంటల నుండి కనకదుర్గమ్మ అమ్మవారిని భక్తులు కోలాటాలు ,మందుగుండు సామాగ్రితోను శోభాయాత్రగా పి మాకవరంలో గ్రామంలోఉన్న ఉత్తర వాహిని వద్ద నిమజ్జనం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ విధిగా పాల్గొని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సెగ్గే సూరిబాబు కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిగ్గే బుజ్జిబాబు, టేకరి వర్మ, సెగ్గే నూకరాజు (సూపర్ సర్పంచ్), టేకరి వెంకటరమణ, పొట్టిగా బంగారయ్య, టేకరి చిన్నబాబు, సిగ్గే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించాలి

### జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రీముల గంగాధర్




**అక్టోబర్ 11 (అఖండభూమి):** జిల్లా కేంద్రమైన పాడేరులో ఉన్న జిల్లా అధికారి యంత్రాంగాన్ని మైదాన ప్రాంతానికి తరలించే ఆలోచన విరమించుకొని రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రాంతాన్ని అంతా సర్వే చేసి ప్రత్యేక గిరిజన రాష్ట్రంగా ప్రకటించాలని వైఎస్ఆర్సిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వేముల గంగాధర్ అన్నారు. ఆదివాసి బిడ్డగా ప్రత్యేక రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తున్నాను పార్టీల ప్రమేయం ఏమీ లేదని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతం గిరిజన ప్రజలు అభివృద్ధి చెందాలని గిరిజన ప్రాంత బిడ్డ ముఖ్యమంత్రి అయినప్పుడే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అప్పటివరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అని చందంగా ఉంటుందని ఆయన అన్నారు పాడేరులో ఉన్న జిల్లా అధికారి యంత్రాంగాన్ని మైదాన ప్రాంతంలో తరలిస్తే గిరిజనుల ఇంట్లో నగదు ఆస్తి విలువైన వస్తువులు తీసుకెళ్లి పక్కింట్లో దాసినట్లు ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు గిరిజన ప్రాంతంలో ఉండే అధికారులు తమ ప్రాంతాల్లోనే పరిపాలించాలని రానున్న రోజుల్లో గిరిజన రాష్ట్రం ప్రకటించకపోతే తెలంగాణ ప్రాంతంలో ఉన్న గిరిజన సోదరులతో సహా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న గిరిజనులతో కలసి భారీ పోరాటాలకు సిద్ధమవుతామని పేర్కొన్నారు కావున మన్యంలో ఉన్న ఏ రాజకీయ నాయకులైన అల్లూరి జిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని మైదాన ప్రాంతానికి తరలిస్తే జరిగే నష్టాలు గమనించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరుతున్నానని అన్నారు దీనిపై ప్రతి గిరిజన బిడ్డ ఆలోచించే సమయం ఆసన్నమైందని అవసరమైతే ప్రస్తుతం మనం పనిచేస్తున్న పార్టీలను పక్కనపెట్టి గిరిజన ప్రాంత అభివృద్ధికి ఐక్యతతో పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు గిరిజన ప్రాంతాన్ని గిరిజన ప్రాంత ప్రజలను ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసినటువంటి ఏ పార్టీ ఏ ప్రభుత్వమైనా మరల శాసించే రోజులు లేవని ఒక్కసారి వెనక్కి వెళ్లి చూసిన కనిపించవున్నారు గిరిజనులను ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసినా ఏ పార్టీ అయినా ఏ ప్రభుత్వం అయినా తాను పనిచేస్తున్న పార్టీ అయినా గొప్ప అని చెప్పకుండా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు ఇది ఏ ఒక్క గిరిజనులతో సమస్య కాకుండా గిరిజన ప్రాంత ప్రజలందరి సమస్యగా భావించి రాష్ట్ర నాయకులు దేశ నాయకులు పునరాలోచించి గిరిజన రాష్ట్రం ప్రకటించేందుకు సహకరించాలని ఈ సందర్భంగా రీముల గంగాధర్ అన్నారు.

### కోరిన కోర్కెలు తీర్చె చెముడులంక గ్రామంలోని

## శ్రీ ధనలక్ష్మి అమ్మవారి ఆలయంలో తులాభారం



**ఆలమూరు అక్టోబర్ 11 (అఖండభూమి):** ఆలమూరు మండలం చెముడులంక గ్రామంలో పవిత్ర కాల్వ నది తీరాన వెలిసినటువంటి శ్రీ ధనలక్ష్మి అమ్మవారిని పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాటిపర్రు గ్రామస్తులు వారు కోరుకున్న కోరికలు తీరిన సందర్భముగా ఆ గ్రామం నుండి శ్రీ ధనలక్ష్మి అమ్మవారి ఆలయానికి విచ్చేసి తులాభారం సమర్పించడం జరిగింది. ఆ అమ్మవారి మహత్యం గురించి మాట్లాడుతూ శ్రీ ధనలక్ష్మి అమ్మవారు చాలా మహిమగల అమ్మవారని, అమ్మవారిని దర్శనం చేసుకున్నప్పుడు మేము కోరిన కోర్కెను తీర్చి ఆమె యొక్క మహిమను తెలియజేసిందని అందుకే అనుకున్న విధంగా నిన్న శుక్రవారం వారి యొక్క కవల పిల్లలకు పటిక బెల్లంతో పాటు డబ్బులతో తులాభారం వేసి మా మొక్కును తీర్చుకున్నామని వారి యొక్క ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మున్నంగి ప్రభాకర్ శర్మ వారికి ఆశీర్వాదం అందించి దీవించారు. ఈ కార్యక్రమంలో చెముడులంక గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, భవాని భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 16న రావణా పల్లిలో సిపిఐ పార్టీ సమితి సమావేశం

మండల పార్టీ కార్యదర్శి ఇరవాడ దేముడు



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 11 (అఖండభూమి):** ఈనెల 16న రావణా పల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సమితి సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ కార్యదర్శి ఇరవాడ దేముడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమితి సమావేశాలకు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరవుతారు అన్నారు. ఈ సమావేశాల్లో గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పోరాటాల గురించి చర్చించి తీర్మానించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఇరవాడ దేముడు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు విధిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

# శ్రీలలితాదేవి అమ్మవారి నవరాత్రులలో 9వ రోజు మహిషాసుర మర్ధిని దేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**యానం అక్టోబరు 11(అఖండ భూమి):** యానంలో వేంచేసిన శ్రీలలితాదేవి అమ్మవారి నవరాత్రులలో 9వ రోజు మహిషాసుర మర్ధిని దేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు- కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మహిషాసుర మర్ధిని దేవి-దేవీనవరాత్రులలో అత్యుగ్ర రూపముగా- సర్వసిద్ధులను ప్రసాదించే శక్తి అవతారమని-దుర్గాదేవి మహిషున్ని ఎదిరించి తొమ్మిది రోజులు తీవ్రంగా పోరాడుతుందని, నవజాత దుర్గ సింహంపై స్వారీ చేస్తూ మహిషాసురుడిపై యుద్ధం చేసి అతన్ని వధించి-నందువలన ఆమెకు మహిషాసుర మర్ధిని అని పేరు వచ్చిందని,ఈతల్లిని పూజిస్తే సకలదేవతల అనుగ్రహం మరియు మహిషాసుర మర్ధిని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోయి-సర్వ కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని-లోకంలో సాధించలేనిది ఏదీ ఉండదని ఈరోజున ఈ అమ్మను పూజిస్తే శత్రుభయం తొలగి సకల విజయాలు కలుగుతాయని-సకల దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని ఈ సందర్భంగా మానేపల్లి గణేష్ తెలిపారు.

# కనకదుర్గమ్మ ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలి



జిల్లా కేంద్రంలోని 39 వ వార్డులో దేవి విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, అక్టోబర్ 11,(అఖండ బూమి):** కనకదుర్గమ్మ ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 39 వార్డులో ఏర్పాటు చేసిన దేవి మండపాల వద్ద శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. దేవి విగ్రహాలను వాడవాడలో నెలకొల్పి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీని అభినందించారు. రేపు జరిగే నిమజ్జన ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని దేవి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. అనంతరం చిన్నారులు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఫోటోలు దిగి వారిలో ఆనందం నింపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, దంతాల సందీప్ నాయుడు, రఫీ, అంతటి వెంకటేష్, కమిటీ అధ్యక్షుడు రాచకొండ జగదీష్, కొక్కు సాయి, జానకి రాము, నరేష్, రాకేష్, పవన్, సాయి, చందు, శీను, గోపి, మహేష్, శివ, అజయ్, పండు, ఓంకార్, యుక్త తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కావలసిన డాక్యుమెంట్స్, ఎఫ్ఐఆర్ కాపీ, చార్జి సీట్ సమాచారాన్ని పొందవచ్చు

కామారెడ్డి డిఎస్పి, డి నాగేశ్వరరావు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి):** ప్రజలకు కావలసిన డాక్యుమెంట్స్, ఎఫ్ఐఆర్ కాపీ, చార్జి సీట్ సమాచారాన్ని ఆయా పోలీస్ స్టేషన్లో ద్వారా పొందవచ్చునని కామారెడ్డి డి.ఎస్.పి, డి. నాగేశ్వరరావు అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 వార్షిక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని కర్షక్ %దీ.జు౹%. కళాశాలలో నిర్వహించిన సమాచారాకు చట్టం 2005, 19వ వార్షిక వారోత్సవాలను కళాశాల ఉప ప్రిన్సిపాల్ రంగ ఆంజనేయులు అధ్యక్షత వహించి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతథిగా హాజరై మాట్లాడుతూ ఇది ప్రజలకు బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుందని, ఏ కార్యాలయం నుండైనా తమకు కావలసిన సమాచారాన్ని పొందేందుకు ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 రాష్ట్ర డైరెక్టర్ ఎంఎస్ సలీం నిర్వహిస్తున్న కార్యక్రమాలను చూసి ఆయనను అభినందించారు. సమాచార హక్కు చట్టం వచ్చి 19 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో కూడా సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఉంటాయని అలాగే ప్రజలు వారికి కావాల్సిన డాక్యుమెంట్స్, ఎఫ్ ఐ ఆర్, చార్జషీట్ తదితర సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా తీసుకోవచ్చుని ఈ సందర్భంగా డిఎస్పి ప్రజలకు తెలియజేశారు. ఈ వారోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింగం, ప్రధాన కార్యదర్శి ఎం డి భాస్కర్, పట్టణ మహిళ అధ్యక్షురాలు ఎస్ జమున, మహిళ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ నా, కామారెడ్డి డివిజన్ కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, ప్రతినిధులు: లెగ్గల రాజు, డి లింగమయ్య, అన్వర్ గౌరీ ఈ శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, రాజు, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కుమార్, బీఈడీ కళాశాల అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూటీఎఫ్ ఉద్యమ

# నేత నాగటి నారాయణ వర్ధంతి




**సూర్యాపేట, అక్టోబర్ 11, (అఖండ బూమి):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యుటిఎఫ్ ఉద్యమ నేత నాగటి నారాయణ తృతీయ వర్ధంతి జరిగింది .ఈ కార్యక్రమానికి టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు .వారి పీరియడ్లోఅప్రెంటిస్ రద్దు కోసం, స్పెషల్ విద్యా వాలంటీర్ల రెగ్యులరైజేషన్ కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి సాధించారని కొనియాడారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య జిల్లా కోశాధికారి జి వెంకటయ్య జిల్లా కార్యదర్శి బి ఆడం సిహెచ్ రమేష్ డీలాలు ఆర్ శ్రీను, బి ఆనంద్ కే సీనయ్య ఏ సీనయ్య పి కరుణాకర్ రెడ్డి పి అభినవ్ డి బిక్షం ఎం వంశీ ఎన్ సైదా ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ

# శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత



**సూర్యాపేట, అక్టోబర్ 11,(అఖండ బూమి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 9వ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారము శ్రీ సంతోషిమాత అమ్మ వారు శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజ లు నిర్వహించారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణంతోపాటు చండీ హెూమం, రుద్ర హెూమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని శ్రీ సంతోషి మాత అమ్మవారి ఉద్యాపన వ్రతం, ఒడి బియ్యం, పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, పబ్బా ప్రకాశ్, నరేంద్ర విద్యాసాగర్ రావు, బ్రాహ్మ0డ్లపల్లి సంతోష్ బ్రాహ్మ0డ్లపల్లి దేవి దత్తు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, గోపారపు రాజు, బ్రాహ్మ0డ్ల పల్లి శివప్రసాద్, కక్కిరేణి పద్మ, నూక రవిశంకర్, మహంకాళి ఉపేందర్, వాసా కృష్ణ, ఎర్రమల్ల ప్రసాద్, పులుసు ఎల్లేష్, మిట్టపల్లి భరత్,ఓరుగంటి కనకరత్నం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్**

దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. వీరి వెంట మునిసిపల్ అధికారులు డి ఈ సత్య రావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నేడే విజయదశమి,పాల పిట్టను ఎందుకు చూస్తారు? కవి,లెక్చరర్ వైద్య శేషారావు

**కామారెడ్డి జిల్లా బ్యూరో అక్టోబర్ 11(అఖండ భూమి):** భారతదేశంలోమైసూర్,ఈశాన్య భారతంలో మరియు తెలు గు రాష్ట్రాల లో విజయదశమి (దసరా) ఘనంగా జరుపుకుం టారు. దాని వెనుకఉన్నకథను మనంగమనిద్దాం.దేవదానవులు పాలసముద్రమును మధిం చినప్పుడు అమృతం జనించి న శు భముహూర్తదినం ఈవిజ యదశమి రోజే అని తెలియజే యబడింది.శ్రవణా'నక్షత్రంతో కలసిన ఆశ్వీయుజ దశమికి విజయా'అనే సంకేతమున్నది. అందుకనేదీనికి'విజయదశమి' అనుపేరు వచ్చినది. ఏపనైనా తిథి,వారము,తారాబలము , గ్రహబలము,ముహూర్తము మున్నగునవివిచారించకుండా, విజయదశమినాడుచేపట్టినచో ఆకార్యమునవిజయముతథ్య ము.చతుర్వర్గ చింతామణి' అనే ఉద్గ్రంథము ఆశ్వీయుజ శుక్ల దశమినాటి నక్షత్రోదయవే ళనే'విజయం'అనితెలిపియున్నది. ఈ పవిత్ర సమయము సకల వాంచితార్థసాధకమైనద నిగురువాక్యముఅనిగమనించలి శమీపూజ' చేసుకునే ఈ రోజు మరింత ముఖ్యమైనది. శమీవృక్షమంటే 'జమ్మిచెట్టు' అజ్ఞాతవాసమందున్న పాండ వులు వారివారి ఆయు ధము లను , వస్త్రములను శమీవృక్ష ముపై దాచి వుంచారు. అజ్ఞాత వాసము పూర్తి అవగానేఆవృక్ష రూపమును పూజించి ప్రార్థించి తిరిగి ఆయుధాలను వస్త్రము లనుపొంది ,శమీవృక్షరూపము న ఉన్న 'అపరాజిత' దేవి ఆశీ స్సులుపొంది ,కౌరవులపైవిజయము సాధించినారు.శ్రీరాము డు ఈ విజయదశమి రోజున ఈ 'అపరాజిత' దేవిని పూజిం చి ,రావణునిసహరించి ,విజయముపొందినాడు.తెలంగాణా ప్రాంతమ ందు శమీపూజ అనంతరం 'పాలపిట్ట' ను చూ చే ఆచారం కూడా ఉన్నది.ఇ లా అందరూ నవరాత్రులు జ రుపుకుని , విజయదశమి రో జు సాయంత్రం నక్షత్ర దర్శన విజయ సమయాన శమీవృక్షం జమ్మిచెట్టు వద్దగల అపరాజి తాదేవిని పూజించి, ఈ క్రింద ఇచ్చిన శ్లోకం స్మరిస్తూ చెట్టుకు ప్రదక్షణలుచేస్తారు. శ్లో" శమీ శమయతే పాపం శమీశత్రు నివారిణీ !అర్జునస్య ధనుర్ధారీ రామస్యప్రియదర్శినీపైశ్లోకము వ్రాసుకున్న చీటీలు అందరూ ఆ చెట్టు కొమ్మలకు తగిలిస్తా రు. ఇలా చేయుటవల్ల అమ్మ వారి కృపతో పాటు , శనిదోష నివారణ కూడా జరుగుతుం దని ప్రతీతి .తెలంగాణలోపాల పిట్టను చూసి జమ్మి వృక్షానికి పూజ చేస్తారు.కొన్ని గ్రామాల్లో కొందరి ఇండ్ల ముందు గుమ్మడి కాయలు కొన్ని ప్రాంతాలల్లో మేకలు గొర్లను బలి ఇవ్వడం ఆనవాయితీ.డప్పు చప్పట్లతో ఊరు పెద్ద అద్వర్యం లోపాల పిట్ట దర్శనానికి వెళ్ళి అది కని పించ గానే పాల పాల అంటూ చప్పట్లతో ఆనందాన్ని పంచు కొని పరస్పరం ఆలింగనంచేసు కొనిశుభాకాంక్షలు తెలుపుకుంటారు. అలయిబలయిచెప్పుకుంటు బంగారం ఇచ్చిపుచ్చుకుంటరు.

# ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమం సందర్భంగా బందోబస్తు ఏర్పాటు







పోలీస్‌కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్ పార్కింగ్ స్థలాలు, మీటింగ్,భోజన ఏర్పాటు ప్రాంతాల పరిశీలన

**బెల్లంపల్లి అక్టోబర్ 11(అఖండ భూమ):** బెల్లంపల్లి కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వరి చర్చి వారి ఆధ్వర్యంలో ఈ నెల 16,17 తారీకులలో జరిగే 50 రోజుల దినముల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు,ఇతర రాష్ట్రాలు ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు సుమారుగా ఒక లక్ష యాభై వేల మందికి పైగా పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్,లతో కలిసి భద్రత ఏర్పాట్లు,బందోబస్తు ఏర్పాట్లు,హెవీ వెహికల్ పార్కింగ్ స్థలాలు,వివిఐపి వెహికల్ పార్కింగ్ స్థలాలు, భోజన ఏర్పాటు స్థలాలు,సభ వేదికలను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు.సుమారు ఒక లక్ష 50 వేల పైగా భక్తులు, ప్రజలు పలుప్రాంతాల నుండి ప్రార్థనలకు,సభకు వచ్చే వాహనాలకు అలాగే ప్రజలకు, సాధారణ వాహన దారులకు, ఎటువంటి ట్రాఫిక్,ఇతర సమస్యలు తలెత్తకుండా సజావుగా సాగేలాచూడాలని, వాహనాల పార్కింగ్,సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి పూర్తిస్థాయిలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై,పోలీస్ అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,ఎఆర్ ఏసీపీ లు ప్రతాప్,సుందర్ రావు,మందమర్రి సిఐ శశి ధర్ రెడ్డి,ఆర్ఐ వామన మూర్తి, కాసిపేట్ ఎస్ఐ ప్రవీణ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్. సర్వే ను పక్కాగా నిర్వహించాలని

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి):** గురువారం రోజున పిట్లం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎల్.ఆర్.ఎస్. తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తూ, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏ.ఎన్.సి. సెంటర్ రిజిస్టర్ లను పరిశీలించారు. స్టార్స్ ను తనిఖీ చేస్తూ మందులను సక్రమంగా పంపిణీ చేయాలని, పనికిరాని ఎక్విప్మెంట్ లను తీసివేయాలన్నారు. లాబరేటరీ లో చేస్తున్న పరీక్షలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో టాయిలెట్స్ లేని కారణంగా సిబ్బందికి ఇబ్బందులు కలుగుతున్నాయని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం లోని ప్రజా పాలన కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ను పరిశీలించి నిర్వహణ సరిగా లేదని, ఇంటింటి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి సెగ్రిగేషన్ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ సక్రమంగా లేనందున ఏం. పి. ఒ., పంచాయతీ కార్యదర్శి లకు నోటీసు జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రవీంద్ర కుమార్, డా. విజయ లక్ష్మి, మండల పరిషత్ అధికారి వి.కమలాకర్, తహసీల్దార్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మా వార్డ్ సమస్యలు తీర్చకుంటే ఇంటి పన్నులు కట్టము








**బెల్లంపల్లి అక్టోబర్ 11టఅఖండ భూమి:** బెల్లంపల్లి పట్టణం బజార్ ఏరియలో గల 29వ వార్డు రోడ్ నంబర్ 4 డబ్బుసెట్ లైన్ లో ఉన్న డ్రైనేజ్,రోడ్లపై చెత్త సమస్యలపై వార్డు మహిళలు మాట్లాడుతూ...గత కొన్ని ఏండ్లనుండి ఇక్కడ ఉన్న సమస్యలపై వార్డ్ కౌన్సిలర్ కు, చైర్మన్ కమిషన్లకు,ఫిర్యాదు చేసిన కూడా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నమాదిరి కమిషనర్,చైర్మన్ లు వచ్చిచూసి వెళ్లారే తప్ప సమస్యలను పరిష్కరించలేదన్నారు.ఇప్పటివరకు కూడా సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.సంబంధిత అధికారులకు ఎన్నిమార్లు చెప్పిన కుంటి సాకులు చెప్పుకుంటూ వస్తున్నారన్నారు.లైన్లల్లో చెత్తను కూడా 3 లేదా 4 రోజులకు ఒకసారి ట్రాక్టర్ ను పంపిస్తున్నారన్నారు.4 రోజుల వరకు జమైన చెత్త రోడ్లపై ఉండటం వాళ్ళ దోమలు ఈగలు పెరిగి అవి కుట్టి రోగాల బారిన పడుతున్నామన్నారు. ఇంటి పన్నులు మాత్రం నెల నెల క్రమం తప్పకుండా వసుల్ చేస్తారు.కానీ మాకు ఉన్న సమస్యలు మాత్రం అధికారులు పట్టించుకోరని మహిళలు మండిపడ్డారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు,మా బస్తీలో ఉన్న సమస్యలు తీర్చకుంటే ఇంటి పన్నులు కట్టబోమని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమం లో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వల్లంపూడిలో 200మంది భవానీ భక్తులకు సాముహిక భిక్ష

### అలరించిన ఆకులసీతంపేట భజన కార్యక్రమం



**వేపాడ అక్టోబర్ 11 (అఖండభూమి):** మండలంలోని వల్లంపూడి గ్రామంలో శ్రీపైడితల్లి అమ్మవారి ఆలయం ఆవరణలో శుక్రవారం 200మంది భవానీ భక్తులకు సాముహిక భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. వల్లంపూడి గ్రామానికి చెందిన భవానీ భక్తులతో పాటు పలు గ్రామాలకు చెందిన భవానీ భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. అలాగే ఈ సందర్భంగా మండలంలోని ఆకులసీతంపేట గ్రామానికి చెందిన భజనా కార్యక్రమం అందరినీ విశేషంగా అలరించింది. ఈ భవానీ భక్తుల భిక్షా కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులలో 9వ రోజు మహిషాసుర మర్ధిని దేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**కాకినాడ అక్టోబర్ 11 (అఖండభూమి):** కాకినాడ మహాలక్ష్మి నగర్ లో వేంచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులలో 9వ రోజు మహిషాసుర మర్ధిని దేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు-కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మహిషాసుర మర్ధిని దేవి-దేవీనవరాత్రులలో అత్యుగ్ర రూపముగా- సర్వసిద్ధులను ప్రసాదించే శక్తి అవతారమని-దుర్గాదేవి మహిషున్ని ఎదిరించి తొమ్మిది రోజులు తీవ్రంగా పోరాడుతుందని, నవజాత దుర్గ సింహంపై స్వారీ చేస్తూ మహిషాసురుడిపై యుద్ధం చేసి అతన్ని వధించి-నందువలన ఆమెకు మహిషాసుర మర్ధిని అని పేరు వచ్చిందని,ఈతల్లిని పూజిస్తే సకలదేవతల అనుగ్రహం మరియు మహిషాసుర మర్ధిని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోయి-సర్వ కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని-లోకంలో సాధించలేనిది ఏదీ ఉండదని,ఈరోజున ఈ-అమ్మను పూజిస్తే శత్రుభయం తొలగి సకల విజయాలు కలుగుతాయని-సకల దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటరమణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 11:** చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి బంగారు జీవితాలను జైలు పాలు చేసుకోవద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటరమణ హితవు ఫలితాలు మండలంలో చీడిపాలెం గ్రామంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పర్యటించి ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమానికి పాల్పడి తమ కుటుంబాలకు దూరం కాకూడదని ఆయన అన్నారు. అదేవిధంగా గంజాయి రవాణా, నిల్వలు వంటి వాటికి ప్రజలందరూ దూరంగా ఉండాలని అన్నారు అలాగే నాటు సారా క్రయ విక్రయాలకు పాల్పడినట్లైతే అలాంటి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ పంటలో అడవి పందులను వధించేందుకు విద్యుత్ వైర్లు వంటివి అమర్చుకుంటా ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఒకటో వార్డు నందు అత్యంత వైభవంగా కాలనీ వాసులతో దీపారాధన కార్యక్రమం



**నర్సీపట్నం, అక్టోబర్-11( అఖండ భూమి ):** దసరా ఉత్సవాల్లో భాగంగా నవరాత్రుల సందర్భంగా ఇక్కడి నర్సీపట్నం ఒకటో వార్డు ధోబి కాలనీలో నందు జరుగుతున్న అమ్మవారి ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా 9రోజు అమ్మవారు మహిషాసుర మద్యని దేవిగా భక్తులకు సాక్షాత్కరించారు. అమ్మవారిని మహిషాసుర మద్దిని దేవి అలంకరణ అవతారంలో చూసిన భక్తులు తరించారు. అనంతరం ఇక్కడి కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసుల మహిళలు సహకారంతో దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కాలనీ మహిళలంతా ఎంతో శ్రమకూర్చి దీపాలను వెలిగించుట విషయంగా పాల్గొనడం జరిగిందన్నారు. అలాగే ప్రతిరోజు ఇక్కడి స్థానిక మహిళలంతా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను జరిపే వాళ్ళ కనిపిస్తున్నారని తెలియపరచడం జరిగింది. అయితే అమ్మవారి నిమజ్జన కార్యక్రమం ఆదివారం రోజు ఊరేగింపుగా ఉంటుంది అన్నట్లుగా ఈ సందర్భంగా ఇక్కడి కార్యక్రమాలను నిర్వహిస్తున్న హనుమాన్ యూత్ వారు తెలియపరచడం జరిగింది.

# కొల్లు రవీంద్రాని, నూకసానీ బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసిన నలగాటి మల్లికార్జున నాయుడు



**ఆర్సి ఇన్చార్జి ఎర్రగొండపాలెం అక్టోబర్ 11 (అఖండభూమి):** తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ మరియు మైన్స్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర ని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ తో కలిసి తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా బీసీ భాగం అధ్యక్షులు నందిగాం బ్రహ్మయ్య మరియు రాష్ట్రబీసీ విభాగపు అధికార ప్రతినిది నలగాటి మల్లికార్జున నాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు ..

# మండలంలో 18 మద్యం టెండర్లు

**జి. మాడుగుల. అక్టోబర్ 11 అఖండ భూమి:** నూతన మద్యం పాలసి లో భాగంగా కొత్త వైన్ షాప్ లో కోసం ప్రభుత్వం ప్రకటించిన మద్యం షాప్ ల కోసం 18 దరఖాస్తు వచ్చాయి. మండలంలో రెండు మద్యం దుకాణాలు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటించగా వాటికి దరఖాస్తు సమయం ముగిసే సమయానికి మండలంలో రెండు వైన్ షాపులకు 18 దరఖాస్తులు అందాయి.రాష్ట్రం లో అల్లూరి జిల్లా లోనే అత్యాల్పంగా దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తుంది.

# అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన దోషుల ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి.బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు



**పత్తికొండ అక్టోబర్ 11(అఖండ భూమి):** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి ఎగ్జిబిష న్ గ్రౌండ్స్ లో నవరాత్రులలో భాగంగా ఏర్పా టుచేసిన అమ్మవారి విగ్రహంను ధ్వంసం చే యడం అమానుషం అని వెంటనే ఈ దుశ్చ ర్యకు పాల్పడిన దోషులను అరెస్టు చేసి శి క్షించాలని బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవ ర్ధన్ నాయుడు అన్నారు శుక్రవారం విడుద ల చేసిన ప్రకటనలో బిజెపికో కన్వీనర్ గోవ ర్ధన్ నాయుడు తెలంగాణ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. గురువారం అర్ధరాత్రి అ మ్మవారి చేతిని విరగ్గొట్టిన దుండగుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడు తూ భక్తుల మనోభావాలు పూర్తిగా దెబ్బ తీసే విధంగా దుండగులు ప్రవర్తించిన తీరు పై ఆయన మండిపడ్డారు.అమ్మవారి విగ్ర హాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం బాధాకరమని ఆయన తెలిపారు. నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి వి గ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని గ త అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారన్నా రు.అమ్మ వారి విగ్రహం ధ్వంసం పై హిందు వులు, హిందూ సంఘాలు, సంఘాల నేత లు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు న్నారు. అయితే ఈ ఘటనపై అక్కడి పోలీ సులు హుటాహుటిన స్పందించి కేసు న మోదు చేశారన్నారు.ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోకి ప్రవేశించిన దుండగులు తొలుత అక్కడ వి ద్యుత్ సరఫరాను ఆపేసి ఆ తర్వాత సీసీ కెమెరాలను పగులగొట్టారన్నారు. అనంత రం అమ్మవారి చేతిని విరగ్గొట్టి, అక్కడున్న పూజ సామగ్రిని చెల్లాచెదురుగా విసిరేసిన ట్లు భక్తులు పోలీసులకు వివరించారన్నా రు. అమ్మవారి చుట్టూ ఉన్న బ్యారికేడ్లను సైతం తొలగించాలన్నారు. ఈ ఘటనపై హిందువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రని ఈ సంఘటనపై పోలీస్ అధికార యం త్రాంగం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. మరో చోటా ఈ సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చ ర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రెండు తె లుగు రాష్ట్రాలలోని యావత్ హిందూ స మాజం ఆందోళన కార్యక్రమాలు చేయవల సి వస్తుందని,దుండగులతో యావత్ ఇందు సమాజానికి క్షమాపణలు చెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆడపిల్లలను కాపాడుకుందాం




**అమలాపురం అక్టోబర్ 11 (అఖండభూమి):** అంతర్జాతీయ బాలికా దినోత్స వం యుక్త వయస్సులోని బాలికలు వారి విలువ,బలం సామర్థ్యాన్ని గుర్తించడానికి అ దనపు అవకాశాలను సృష్టించ డానికి అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రోత్సహిస్తుందని. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఎం ఝాన్సీ రాణి పేర్కొన్నారు శుక్రవారం కోనసీమ జిల్లా మహిళాభివృద్ధి శిశుసం క్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీ రాణి అధ్యక్షతన అంతర్జాతీ య బాలికా దినోత్సవ కార్య క్రమాన్ని స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మండల విద్యాధికారిణి ఎస్ దుర్గాదేవి ఐ.సి.డి. ఎస్ ప్రాజెక్టు అధికారి జి, జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ జి.శ్రీను ఐ.సి.డి.ఎస్ సూప ర్వైజర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.ఝాన్సీ రాణి అంతర్జాతీయ బాలిక దినోత్సవం యొక్క ప్రత్యేకత ను గురించి మాట్లాడుతూ బాలికలు ఏ విషయంలోనూ భయపడకుండా ధైర్యంగా ముందడుగు వేయాలని, బాలికలు లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని ఎన్ని అడ్డంకులు వచ్చినా ముందుకు వెళ్లాలని బాలికలకు దిశానిర్దేశం చేశారు. బాలికలను బ్రతకనిద్దాం. చదవనిద్దాం. ఎదగనిద్దాం. అంటూ బాలికలు విశిష్టతను గూర్చి విశదీకరించారు. అనంతరం జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ బాలికల అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించా రు. ఎంఈఓ ఎస్ దుర్గాదేవి మాట్లాడుతూ బాలికలు చక్కగా చదువుకోవాలని, బాలికలంటే లక్ష్మీ స్వరూపం అని వ్యాఖ్యానించారు.జి. శ్రీను బాల్య వివాహాలు వాటి వల్ల జరిగే అనర్థాలను గురించి ప్రస్తావించారు.సిడిపిఓ వెంకటేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే చంపివేయ డం పారవేయడం వంటి అమానుష చర్యలు జరగ కుండా అందరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాల న్నారు.సూపరింటెంట్ వెంకటర మణి మాట్లాడుతూ ప్రతీ ఆడ పిల్ల బాగా చదువుకోవాలని, చదువే 'శ్రీరామ రక్ష' అని వ్యాఖ్యానించారు.బాల్య వివాహాలు,హింస పక్షపాతం వంటి



సంఘటనలు మూలంగా యువతులు ఎదుర్కొనే లింగ వివక్షత సమస్యలను అంతం చేయడా నికి ఐక్యరాజ్యసమితి బాలికల దినోత్సవం ప్రకటించిం దన్నారు ప్రతిఅమ్మాయియొక్క అద్భుతమైన సా మర్థ్యాన్ని గుర్తించడానికి శక్తివంతం చేయ డానికి అంకితం చేయబడిన ఒక ముఖ్యమైన సందర్భమ న్నారు మహిళా విద్యార్థులకు వారి నాయకత్వం,సృజ నాత్మకత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలోసహాయపడేందుకు అనేక రకాల ప్రేర ణాత్మక ఆలోచనలను రేకెత్తిం చే చర్చలు ఈ సందర్భంగా జరిగాయన్నారు,కళాత్మక స్ఫూర్తిదాయకమైన ప్రసంగాల ద్వారా లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను గూర్చి ప్రతి అమ్మాయికి అవకాశాలు పూర్తి సామర్థ్యాన్ని సాధించేలా ప్రోత్సహించబడే సహాయక వాతావరణాన్ని ఈ సభ కల్పించిందన్నారు.

# రెండవ వార్డులో సద్దుల బతుకమ్మ సంబరాలు




### పాల్గొన్న కౌన్సిలర్ సంగీత ఖాందేశ్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 11 (అఖండ భూమి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో జిరాయత్ నగర్ హనుమాన్ మందిర అభివృద్ధి కమిటీ. రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో ముఖ్యఅతిథిగా లీగల్ కౌన్సిల్ మెంబర్. బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షురాలు. రెండవ వార్డు కౌన్సిలర్ సంగీత ఖాందేశ్ పాల్గొని తెలంగాణ సంస్కృతి సంప్రదాయంగా గౌరమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం మహిళలు అందరితో కలిసి బతుకమ్మను ఆడారు. సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను చక్కగా పేర్చి. చక్కగా ఆడి పాడిన వారికి రోటరీ క్లబ్ వారు కౌన్సిలర్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ వేడుకల్లో రోటరీ క్లబ్ అధ్యక్షుడు రజనీష్ కిరాడ్. సభ్యుడు ఖాందేశ్ సత్యం. మందిర అభివృద్ధి కమిటీ సభ్యుడు విట్టోబ శేఖర్. ప్రధాన కార్యదర్శి నూకల శేఖర్. మానకొండూరు భాస్కర్. ప్రతినిధులు కర్తన్ నవీన్. ప్రవీణ్. విజయ్. భరత్. మహిళలు సవిత. మాధవి. రాణి. అశ్విని. కవిత. విజయ. తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి



**అమలాపురం అక్టోబర్ 11 (అఖండభూమి):** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి.ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొర్రా గోపి మూర్తి పిడిఎఫ్ సంఘ సభ్యు లు అమలాపురం యుటిఎఫ్ భవనంలో మీడియా సమావే శం ఏర్పాటు చేసి బొర్రా గోపి మూర్తి ని బలపరుస్తున్నట్లు అంతే కాకుండా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నటువంటి టీచర్లు ప్రైవేట్ టీచర్లు బొర్రా గోపిమూర్తి ని బలపరిచి గెలిపించ వలసిం దిగా ఎమ్మెల్సీ ఐ.వీ కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు, బి. శ్రీనివాసరావు, కేశవరావు, వై వి బాలాజీ, ప్రజా సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో మహా చండీయాగం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 11 (అఖండ భూమి):** ఆర్మూర్ పట్టణం కింది బజార్ లోని క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహా చండీయాగం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పండిత్ ప్రేమ్ తులసి దంపతులు చండీయాగంలో పాల్గొన్నారు. వేద పండితుడు సత్యం వేదమంత్రాలతో వీరితో చండీయాగ హెూమాన్ని. ప్రత్యేక పూజలను జరిపించారు. అనంతరం ప్రేమ్ మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా చండీయాగంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని. అమ్మవారి దయ. కరుణ. కటాక్షం తమ కుటుంబం పై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయితీ కేంద్రంలో 4-50 లక్షల జిల్లాపరిషత్ నిధులతో

### సి.సి.రోడ్ల నిర్మాణాలు ప్రారంభించిన అనంతగిరి జడ్పిటిసి దీసరిగంగరాజు ఎంపిపి శెట్టినీలవేణి సర్పంచ్ కొర్ర సింహాద్రి



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 11. (అఖండ భూమి ):** అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర తనకు కేటాయించిన నిధులతో వారి సహకారంతో అభివృద్ధి ముందడుగు మండలం అభివృద్ధి కాంక్షిస్తూ గ్రామాల అభివృద్ధి కోసం ఎగువశోభ పంచాయితీ కేంద్రంలో 4-50 లక్షలతో.సి.సి రోడ్డు నిర్మాణాలు వేగవంతంగా పనులు జరుగుతున్నాయి.పల్లెసీమాలే, పట్టుకొమ్మలు పల్లెలు అభివృద్ధి చెందితే మండలాలు అభివృద్ధి చెందుతాయని మండలాలు అభివృద్ధి చెందితే జిల్లా, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తరతరాలుగా గ్రామంలో వర్షాకాలం వస్తే వీధులు బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులు ఇప్పుడు తొలగిపోతున్నాయని మండలంలో మరిన్ని గ్రామాల అభివృద్ధి కోసం జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర సహకారంతో అభివృద్ధికి అడుగులు వేస్తామని ప్రజలకు తెలియపరచడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాంగి.అరుణ, మాజీ సర్పంచ్ పాంగి మొద్దు, ఎగువశోభ ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాక.నవీన్, వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రమౌళి, వెటర్నరీ అసిస్టెంట్ సునీల్ ఎగువశోభ గ్రామ పెద్దలు సొంటరి.సుబ్బారావు, పొట్టంగి.సన్యాసిరావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు పాంగి శాంతిరావు,పాస్టర్స్ పాంగి.ధయకర్,పాంగి.పేతురు, సాగర.చందరావు,పాంగి.నర్సింగరావు ,గ్రామస్తులు పాల్గొన్నారు..

# భారీగా మద్యం దరఖాస్తుల వెల్లువ 20 దుకాణాలకు గాను 427 దరఖాస్తులు

### అత్యధికం ఆలమూరులోనే.



**ఆలమూరు అక్టోబర్ 11 (అఖండభూమి):** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలోనున్న స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పోలీసు స్టేషన్ పరిధిలోనున్న 20 మద్యం దుకాణాలకు తుది గడువు ముగిసే శుక్రవారం రాత్రికి 427 మద్యం దరఖాస్తులు అందాయి. తొలుత మందకొడిగా సాగిన దరఖాస్తుల పక్రియ తరువాత వేగం పుంచుకుంది. తొలి గడువు ముగిసే నాటికి 300 దరఖాస్తులు రాగా రెండు రోజుల గడువు పొడిగింపుతో మరో 127 దరఖాస్తులు వచ్చాయి. దీంతో కేవలం దరఖాస్తు ఫీజు ద్వారానే స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో రూ 8.54 కోట్లు ఆదాయం లభించింది. రెండు రోజుల గడువు పొడిగింపు ద్వారా అందులో రూ 2.54 కోట్లు ఆదాయం లభించినట్లయ్యింది. ఆలమూరులో ఐదు దుకాణాలకు 139, కపిలేశ్వరపురంలో నాలుగు దుకాణాలకు 83, మండపేట రూరల్‌లో ఆరు దుకాణాలకు 123, మండపేట పట్టణంలో ఐదు దుకాణాలకు గాను 82 దరఖాస్తులు అందినట్లు సీఐ ఐడీ నాగేశ్వరరావు తెలిపారు. సర్కిల్ పరిధిలో అత్యధికంగా ఆలమూరు మండలానికి, అతి తక్కువగా మండపేట పట్టణానికి దరఖాస్తులు నమోదయ్యాయి.

# ఇంచార్జ్ ట్రాఫిక్ ఏఎస్ఐ విధులు " బేస్ '

### స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం...

**నర్సీపట్నం, అక్టోబర్-11( అఖండ భూమి ):** ట్రాఫిక్ విధులను బాధ్యతాయుతంగా చేపడుతున్నట్లు కనిపిస్తున్న నర్సీపట్నం ఇంచార్జ్ ట్రాఫిక్ ఏ ఎస్ ఐ పి. ఎర్రరావుకు నర్సీపట్నం పట్టణ ప్రజల నుండి పలువురు ప్రశంసలు లభిస్తున్నాయి. నర్సీపట్నం పట్టణం అనునిత్యం బస్సులు,ఆటోలు,బైకులు వంటి వాటితో నిత్యం నర్సీపట్నం ట్రాఫిక్కు రద్దీగా ఉండేటట్లుగానే కనిపిస్తుంటుంది.ఇలాంటి పరిస్థితుల్లో నర్సీపట్నం ఇన్చార్జి ట్రాఫిక్ ఏఎస్ఐ ట్రాఫిక్ ను నియంత్రించడంలో ట్రాఫిక్కు నియమ నిబంధనలను అలవర్చడం చేయడంలో కొంతమేరైనా ట్రాఫిక్ ను నియంత్రించడంలో సఫలీకృతం అయ్యారన్నట్లుగా ఇక్కడి గల మెయిన్ రోడ్డు నందు వ్యాపారాలు చేసేలాంటి వారు తెలియపరిచే వారిల కనిపిస్తున్నారు. ఇక్కడి కనకదుర్గమ్మ గుడి వద్ద మెయిన్ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల షాపుల వ్యాపారులు, పళ్ళు కొట్టు వ్యాపారులు, పాన్ షాప్ లవంటి వారు ప్రశంసించడం మాట్లాడడం గా కనిపిస్తోంది. షాపులు వద్ద పార్కింగ్ ప్రదేశాలు ఉన్నప్పటికీ కొందరు కొందరు బైకులు వాహనాలు వంటి వారు పార్కింగ్ ప్రదేశాలను ఉపయోగించే వారిలా కాకుండా ఎలా పడితే అలా రోడ్లపైనే బైకులను అడ్డగోలుగా ఆపే




వారిలా కనిపించచడం వలన ఇబ్బందికర పరిస్థితులు ఉండేవన్నారు.

కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం పట్ల సంతోషంగా ఉందన్నట్లుగా వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు గల కారణం ట్రాఫిక్ ఏ ఎస్ ఐ పనితీరు విధులే కారణమన్నట్లుగా కూడా పేర్కొంటున్నారు. ఆటోలు, బైకులు రోడ్లపై అడ్డగోలుగా ఆపి లాంటి వారిని, ట్రాఫిక్ ఎస్ఐ అలాంటి వారికి పార్కింగ్ ప్రదేశాలను ఉపయోగించుకోవలనట్లుగా సూచనలు సూచించడం, ఆటోల వారితో కూడా అడ్డగోలుగా ఆపేటట్లు కాకుండా వంటి పలు సూచనలు ఇవ్వడం వంటి వాటితో ట్రాఫిక్కు కొంతమేరకైనా ఇక్కడి మెయిన్ రోడ్డు నందు నియంత్రణంగా కనిపిస్తుంది అంటే కారణమని చెబుతున్నారు.లేకుంటే కొనేందుకు వచ్చే వారి రద్దీకి తోడు బయట ఇష్టానుసారంగా వాహనాలను ఆపి లాంటి వారి వలన ఇబ్బందులు సమస్యలు తలెత్తవని అంటున్నారు. కానీ వాహనదారులకు ట్రాఫిక్కు ఏఎస్ఐ పాటింపుగా చేయాలనేటట్టు చూపిన సూచనల కారణంగా ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని అంటున్నారు. ప్రయాణికులు ప్రజలెవరు ఎలాంటి ఇబ్బంది బారిన పడకుండా బాధ్యతాయుతమైన పనితీరుతో విధులు నిర్వహించే వారిల కనిపిస్తున్న ఏఎస్ఐ పనితీరు పట్ల తామంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నట్లుగా ఇక్కడి వారంతా పేర్కొనడం కనిపిస్తోంది.

# గ్రామ రేషన్ చౌక డిపోలలో కందిపప్పు ఎక్కడ ?

### దసరా పండుగకు అందరి కందిపప్పు అధికారుల నిర్లక్ష్యమే కారణం ఉన్నత స్థాయి సిబ్బంది పాలకులు పట్టించుకోనేలా రేషన్ డీలర్లు డీడీలు తీయలేదు అంటున్న అధికారులు

**అఖండ భూమి అక్టోబర్ 11:** త్రిపురాంతకం మండలం ఉచిత రేషన్ బియ్యానికి అలవాటు పడ్డ రేషన్ డీలర్లు కందిపప్పు షుగర్ కు డీడీలు తీయలేని పరిస్థితిలో ఉన్న రేషన్ డీలర్లు దీనిపై ఎటువంటి ఆదాయం ఉండదని ఒక్క రూపాయి బియ్యానికి మక్కువ చూపుతున్న రేషన్ డీలర్లు చౌక దుకాణాలపై అధికారుల పర్యవేక్షణ ఎక్కడ అసలు ఆ శాఖ అధికారులు చౌక దుకాణాల ను గాలికి వదిలేసారా దీనిపై అధికారులే తెలుసుకోవాలి త్రిపురాంతకం మండలంలో తెల్లవారితే దసరా పండగ అయినా ఇంతవరకు మండలంలోని చౌక దుకాణాలలో కందిపప్పు పంపిణీ చేయలేదని కార్డుదారులు చెప్పుకుంటున్నారు అసలు కందిపప్పు ఈనెల ఎర్రగొండపాలెం గోడౌన్ నుండి మండలంలోని చౌక దుకాణాలకు కందిపప్పు సరఫరా చేశారా లేదా అనే సమాచారం చెప్పే అధికారులు ఎవరు ఉన్నతాధికారులు స్పందించి త్రిపురాంతకం మండలంలో చౌక దుకాణాలకు కందిపప్పు సరఫరా చేసినట్లయితే కార్డుదారులకు ఏ చౌక దుకాణంలోనైనా కందిపప్పు పంపిణీ చేయలేదని చెప్పుకుంటున్నారు ప్రభుత్వం కంది పప్పు అక్టోబర్ నెల చౌక దుకాణాలకు సరఫరా చేసినట్లయితే శోక దుకాణాల లోని కాటుదారులకు ఇప్పించాలని మండలంలోని కార్డుదారులు కోరుతున్నారు




# కమిషన్ల కమిషనర్ పద్ధతి మార్చుకోవాలి



### ప్రజల చేత ఎన్నుకోబడ్డ పాలకవర్గానికి సమాచారం ఇవ్వాలి బతుకమ్మ ఏర్పాట్లలో కమిషనర్ వైఖరి వల్ల వైఫల్యం మున్సిపల్ కమిషనర్ భేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలి

**సూర్యాపేట, అక్టోబర్ 11(అఖండ బూమి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించారని ఈ ఏడాది మున్సిపల్ కమిషనర్ కమిషన్ల కక్కుర్తితో సరైన ఏర్పాట్లు చేయక మహిళలు ఇబ్బందులు పడ్డారని సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపల్ కమిషనర్ పనిచేయాల్సి ఉన్నప్పటికీ అలా చేయడం లేదని అధికార పార్టీ నాయకులు చెప్పే పనులు కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ కు తెలవకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఇన్చార్జి పాలనకు తలోగ్గి పనిచేస్తున్నారని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లు మహిళల ఆనందాన్ని హరించి వేశాయన్నారు. మున్సిపల్ కమిషనర్ ఏర్పాట్లు ఏమి చేస్తున్నారని అడుగుదామంటే ఫోను ఎత్తి సమాధానం చెప్పే పరిస్థితి లేదన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ పాలకవర్గం చెబితే చేయని పనిని ఇన్చార్జిలు చెబితే వెంటనే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించకుండా ఏదైనా అడిగితే పైనుంచి ఆర్డర్ అని చెబుతున్నాడని పై ఆదేశాలకు ఎందుకు భయపడుతున్నారో కమిషనర్ సమాధానం చెప్పాలన్నారు. బతుకమ్మ ఏర్పాట్ల విషయానికి వస్తే స్టేజి కూడా సరిగా లేదని పదేండ్లు మంత్రిగా పనిచేసి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న జగదీశ్ రెడ్డి వస్తే కమిషనర్ స్టేజి వద్ద లేకుండా పోయారన్నారు. మేము కమిషనర్ను ఏనాడు భయపెట్టలేదని ఎవరు భయపెడుతున్నారో చెప్పాలన్నారు. బతుకమ్మలు తీసుకొచ్చిన మహిళలు నిమజ్జన ప్రదేశంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదని సాక్షాత్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కలుగచేసుకొని మహిళల నుంచి బతుకమ్మలు తీసుకొని చెరువులో నిమజ్జనం చేశారన్నారు. బతుకమ్మ ఏర్పాట్లలో కమిషనర్ పూర్తిగా విఫలమయ్యాడని కొందరి చేతుల్లో కీలుబొమ్మగా మారాడని పాలకమండలికి కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు. సూర్యాపేటలో మంచినీటి సరఫరా విషయానికి వస్తే మిషన్ భగీరథ నుంచి 24 ఎమ్మెల్టి నీరు వస్తే పట్టణంలో 17 ఎమ్మెల్టి నీరు మాత్రమే సరఫరా అవుతుందని మిగతా ఎనిమిది ఎమ్మెల్టి నీరు ఎటు వెళ్తుందో సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమైన సెక్షన్లలో ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ తో పనిచేస్తూ వారిని బాధ్యులను చేస్తూ కమిషన్లకు తెరలేపాడు అన్నారు. ఇప్పటికైనా కమిషనర్ తన పద్ధతి మార్చుకొని ప్రజల చేత ఎన్నుకోబడ్డ పాలకవర్గాన్ని గౌరవించి నడుచుకోవాలి అన్నారు. బతుకమ్మ ఏర్పాట్లలో విఫలమై మహిళల ఆనందాన్ని హరించిన కమిషనర్ వారికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరల సత్యనారాయణ, కౌన్సిలర్ ఎస్.కె తాహెర్ పాషా, ఆకుల కవిత, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు పెద్దపంగు స్వరూప, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బత్తుల రమేష్, భత్తుల జానీ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఈ ఆకు ఎక్కడ కనిపించినా సరే తెచ్చుకుని తినండి ఎందుకంటే

మార్కెట్‌లో మనకు ఎన్నో రకాల ఆకుకూరలు లభ్యమవుతుంటాయి. వాటిల్లో గంగవాయల ఆకు కూడా ఒకటి. దీన్నే గంగవల్లి అని, గంగపాయ అని, గోళీ కూర అని కూడా పిలుస్తారు. ఇది కాస్త పుల్లగా ఉంటుంది. దీన్ని పప్పు లేదా కూర రూపంలో చేసి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. మనకు ఈ మొక్క ఎక్కువగా పల్లెటూళ్లలో, పొలాల గట్ల మీద ఎక్కువగా కనబడుతూ ఉంటుంది. ఇది నెల మీద పాకుతుంది. ఆకులు చాలా దళసరిగా ఉండి పసుపు పచ్చని పూలు పూస్తాయి. పుల్లగా ఉండే ఈ కూరతో కూర, పప్పు చేసుకుంటారు. గంగవాయల కూర చాలా సులభంగా పెరుగుతుంది. పెద్దగా సంరక్షణ చేయవలసిన అవసరం లేదు. ఈ ఆకులో చాలా పోషకాలు ఉంటాయి. ఈ పోషకాల గురించి తెలుసుకుంటే ఈ కూరను చాలా ఇష్టంగా తింటారు.

ఒకవేళ తినని వారు ఉంటే ఇప్పుడు చెప్పే ప్రయోజనాలు తెలుసుకొంటే తప్పనిసరిగా తినటం అలవాటు చేసుకుంటారు. గంగవాయల ఆకులో విటమిన్ %ఆ, దీ, జ% లతో పాటు కాల్షియం, పొటాషియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. గంగవాయల కూరలో తక్కువ కేలరీలు, ఎక్కువ పీచు పదార్థం ఉండడం వల్ల బరువు తగ్గాలని అనుకునే వారికి మంచి కూర అని చెప్పవచ్చు. గంగవాయల కూరలో పీచు సమృద్ధిగా ఉంటుంది. దీనివల్ల జీర్ణ సంబంధ సమస్యలు తగ్గుతాయి. మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోతాయి. గంగవాయల ఆకులను తినడం వల్ల మన శరీరంలో %ాణా% అంటే చెడు కొలెస్ట్రాల్ ను నాశనం చేస్తుంది.



రక్త ప్రహవానికి అడ్డు వచ్చే కొలెస్ట్రాల్ లేకపోవటం వలన గుండెకు మేలు జరుగుతుంది. అలాగే రక్తపోటు సమస్యను కూడా తగ్గిస్తుంది. ఒమెగా 3 ఫాటీ ఆమ్లాలు గంగవాయల కూరలో ఉన్నంత విధంగా ఏ ఆకుకూరలోనూ ఉండవు. ఇందులో ఐరన్, కాపర్ సమృద్ధిగా ఉండడం వల్ల రక్తంలో రక్త కణాల సంఖ్యను పెంచడంలో సహాయపడతాయి. రక్తహీనత సమస్య ఉన్నవారు తరచూ ఈ కూరను తింటే ఆ సమస్య నుండి బయట పడవచ్చు. అన్ని ఆకుకూరల్లో కన్నా ఈ గంగవాయల ఆకుల్లోనే విటమిన్ ఎ ఎక్కువగా ఉండడం వల్ల కంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. అంతేకాక చర్మంపై ఏర్పడే ముడతలు, నల్లని మచ్చలు, చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించి కొత్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. గంగవాయల ఆకులలో జింక్ అధికంగా ఉండడం వలన ఫ్రీ రాడికల్స్ మీద పోరాటం చేస్తుంది. ఇందులో కాల్షియం, పొటాషియం అధికంగా ఉండడం వల్ల ఎముకలు దృఢంగా ఉండేలా చేస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఈ కూరలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. దీని వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఎటువంటి ఇన్ ఫెక్షన్స్ రాకుండా కాపాడుతుంది. జుట్టు రాలకుండా ఒత్తుగా పెరగడానికి అవసరమైన అన్ని పోషకాలు గంగవాయల ఆకుకూరలో ఉంటాయి. అందువల్ల ఈ ఆకుకూరను తరచూ తింటుంటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# దేశవ్యాప్తంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందజేత

### ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు




**జిల్లా ఇంచార్జ్ అక్టోబర్ 11 (అఖండభూమి):** 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం కేంద్ర కేబినెట్ నిర్ణయం. ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన తోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. పీఎంజీకేఏవైతోపాటు పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలిత్రిపురాంతకం జాతీయ నాయకుల విగ్రహాలు ఎప్పుడు పూర్తయ్యేది

**అక్టోబర్ 11 (అఖండభూమి):** 2014 టిడిపి ప్రభుత్వంలో నిర్మాణానికి నోచుకున్న జాతీయ నాయకుల విగ్రహాలు ఎవరు పూర్తి చేస్తారని మండలంలోని ప్రజలు అనుకుంటున్నారు. వివరములు లోనికి వెళ్తే అప్పటి టిడిపి ప్రభుత్వంలో టిడిపి ఎంపీపీ గా ఉన్న నీలం చెన్నమ్మ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో గాంధీ అంబేద్కర్ మరియు ఎన్టీ రామారావు విగ్రహాలను ఏర్పాటుచేసి పూర్తిచేయాలనుకున్నారు. అయితే 2019 ఎలక్షన్లలో ప్రభుత్వ మారడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతగా వాటిని పట్టించుకున్నటువంటి నాథుడు లేడు 2024 ఎలక్షన్లలో తిరిగి కూటం ప్రభుత్వ అధికారులకు రావడంతో స్థానిక టిడిపి నాయకులు దళిత నాయకులు పూనుకొని ఆ విగ్రహాల పనిని పూర్తి చేసి కుదురుగా ఉన్నటువంటి ఎన్టి రామారావు బొమ్మను దాతలసహాయం తీసుకుని ప్రారంభిస్తారని మండలంలోని ప్రజల కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు




## అరకులోయలో ఇద్దరి ఆత్మ హత్య



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 11. (అఖండ భూమి ):** అరకులోయ మండలం పద్మాపురం గ్రామంలో ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్య చేసుకున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు తెలిపారు. అరకులోయ కొండవీధికి చెందిన పల్లి దేముడు నాయుడు (34)ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందగా, పద్మాపురం గ్రామానికి చెందిన దూళి రమణకుమార్ (30)పురుగుల మందు తాగి అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ వెల్లడించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్టోబర్ 11,(అఖండ బూమి):** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి అని, పూలను పూజించే సంస్కృతి కేవలం ఇక్కడ మాత్రమే ఉందని, భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారని,విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు వారు కోరుకున్న రంగాలలో విజయం సాధించాలని అహ్లాదకరమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలని, శుక్రవారం నాడు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు విజయ దశమి పండుగ శుభాకాంక్షలు

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్




**జిల్లా ఇంచార్జ్ ఎర్రగొండపాలెం అక్టోబర్ 11 (అఖండభూమి):** విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## 538 కిలోల గంజాయి స్వాధీనం.. పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దీనబంధు



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 11. (అఖండ భూమి ):** పాడేరు మండలం చింతలవీధి జంక్షన్ వద్ద పట్టు బడ్డ ఎక్స్.యు. వీ 500 కారులో 538 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని కారు సీజ్ చేసినట్లు సీఐ దీనబంధు తెలిపారు. ముద్దయిలు పరారీ లో ఉన్నారని, పరిసరాల్లో ని సీ సీ పుటేజ్ ల ద్వారా నిందుతులను గుర్తించి అరెస్ట్ చేస్తామని సీఐ తెలిపారు.ఘటనకు సంబందించి అన్ని కోణాల్లో విచారణ చేపట్టామని స్పష్టం చేశారు.

## దీపావళికి ముందు టాటా ఈ 6 కార్లపై రూ. 1.33 లక్షల వరకు తగ్గింపు




పండుగల సీజన్ సమీపిస్తున్న తరుణంలో టాటా మోటార్స్ కార్లపై బంపర్ డిస్కౌంట్లను అందిస్తోంది. మీరు కూడా కొత్త టాటా కంపెనీ కారును కొనుగోలు చేయాలని చూస్తున్నట్లయితే, మీరు కొత్త కారుపై లక్షల రూపాయలు ఆదా చేసుకునే గొప్ప అవకాశం ఉంది. టాటా మోటార్స్ టాటా టియాగో, టాటా ఆల్ట్రోజ్, టాటా పంచ్, టాటా నెక్సాన్, టాటా సఫారీ, టాటా హారియర్ మోడళ్లపై రూ. 1.33 లక్షల వరకు తగ్గింపును అందిస్తోంది.

**టాటా టియాగో, టాటా ఆల్ట్రోజ్ రేసర్‌పై తగ్గింపులు:** టాటా టియాగో %శజు, శవీ, శుణ% మినహా అన్ని వేరియంట్లపై రూ. 30,000 వరకు తగ్గింపును అందిస్తోంది. మీరు ఈ కారు %జచీ+%, పెట్రోల్ మోడళ్లపై కూడా ఈ ప్రయోజనాన్ని పొందవచ్చు. టాటా ఆల్ట్రోజ్ స్పోర్టీ లుకింగ్ రేసర్ వేరియంట్‌పై కంపెనీ రూ. 50 వేల తగ్గింపు, ఇందులో ఎక్స్ఛేంజ్ ఆఫర్, కార్పొరేట్, అదనపు డిస్కౌంట్లు ఉన్నాయి.

**టాటా పంచ్, టాటా నెక్సాన్‌పై తగ్గింపు:** టాటా ప్రసిద్ధ ఎస్‌యూవీ పెట్రోల్ వేరియంట్ ధర రూ. 20 వేలు, సీఎన్‌జీ 15,000 క్యాష్ డిస్కౌంట్ ఇస్తోంది. టాటా పంచ్ 2023 పెట్రోల్, సీఎన్‌జీ వేరియంట్లు వరుసగా రూ. 18 వేలు, రూ. 15 వేల వరకు తగ్గింపు ఉంది. మరోవైపు, %చీవఞశీఅ ాఖుం% స్టాండర్డ్ 2024 మోడల్‌పై 20 వేల రూపాయల వరకు, ఫియర్‌లెస్ రేంజ్‌పై 35 వేల రూపాయల వరకు తగ్గింపు ఉంది. 2023 మోడల్ గురించి చెప్పాలంటే, పెట్రోల్ వేరియంట్‌పై 95 వేల రూపాయల వరకు, డీజిల్ వేరియంట్‌పై 85 వేల రూపాయల వరకు ఆదా చేసే అవకాశం ఉంది.

### టాటా సఫారి, టాటా హారియర్‌లపై ఎంత తగ్గింపు?

2024 మోడల్‌పై 50 వేల రూపాయల తగ్గింపును పొందవచ్చు. అయితే ఈ కారు గత సంవత్సరం అంటే 2023 వేరియంట్‌పై 1.33 లక్షల రూపాయల వరకు తగ్గింపును పొందవచ్చు. మరోవైపు, మీరు పూర్తి-పరిమాణ ఎస్‌యూవీ హారియర్ 2023 మోడల్‌ను కొనుగోలు చేస్తే, మీరు కంపెనీ నుండి రూ. 1.33 లక్షల తగ్గింపును పొందుతారు.

## మళ్లీ నష్టాల్లోనే ముగిసిన సూచీలు 230 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్




ఈ వారం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న దేశీయ సూచీలు చివరకు నష్టాలతోనే వారాన్ని ముగించాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం వంటి కారణాలతో దేశీయ సూచీలు జీవన కాల గరిష్టల నుంచి దిగి వచ్చిన సంగతి తెలిసిందే. సూచీల పయనంపై ఆందోళనకు గురవుతున్న మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో సూచీలు ఈ వారాన్ని నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్ 230 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది.గురువారం ముగింపు (81, 611)తో పోల్చుకుంటే దాదాపు 200 పాయింట్ల నష్టంతో 81, 478 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ దాదాపు రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఒక దశలో 81, 671 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకినా మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత 300 పాయింట్లకు పైగా నష్టపోయి 81,304 ఇంట్రాడే కనిష్టాన్ని చేరుకుంది. చివరకు 230 పాయింట్ల నష్టంతో 81, 381 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 34 పాయింట్ల నష్టంతో 24, 9643 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో బంధన్ బ్యాంక్, నేషనల్ అల్యూమినియం, గ్రాన్యుయల్స్ ఇండియా, పెర్సిస్టెంట్ లాభాల బాటలో పయనించాయి. కమిన్స్, సీజీ కన్స్యూమర్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, మహానగర్ గ్యాస్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 276 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 358 పాయింట్లు కోల్పోయింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.06గా ఉంది.

## ఏ రంగు కార్ కొంటే మంచిది మెయింటనెన్స్ కూడా తక్కువ




దేశవ్యాప్తంగా దసరా, దీపావళి పండుగల సీజన్ వచ్చేసింది. ఈ సమయంలో అనేక మంది కొత్త వాహనాలు కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. అయితే వాహనాల రంగు ఎంపికలో మాత్రం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కొన్ని కలర్ల వాహనాలను ఎంపిక చేసుకుంటే వాటికి మెయింటనెన్స్ ఖర్చు ఎక్కువ అవుతుందని చెబుతున్నారు. ఇలాంటి సమయంలో ఎలాంటి రంగు వాహనాలను(%ఝతీ%) ఎంపిక చేసుకోవాలి. ఏది తీసుకుంటే తక్కువ ఖర్చు అవుతుందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.ఇక కార్ల(%ఝతీం%) కొనుగోలు విషయానికి వస్తే మీకు నచ్చిన కలర్ తీసుకోవచ్చు. కానీ కొన్ని రంగుల కార్లు తీసుకుంటే మాత్రం ఎండాకాలంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నలుపు లేదా ముదురు రంగు కార్లు సూర్యరశ్మిని త్వరగా గ్రహిస్తాయి. దీంతో ఎండాకాలంలో కార్ లోపల ఏసీ లేకుండా ప్రయాణించడం కష్టమవుతుంది. వేసవిలో కారు లోపల చల్లగా ఉండాలంటే మీరు %ూాజ%ని తప్పక వినియోగించాల్సి ఉంటుంది. ఇది కారు మైలేజ్, పనితీరుపై ప్రభావం చూపుతుంది. చల్లని వాతావరణంలో కార్లు ఎక్కువ మైలేజీని ఇవ్వడానికి ఇది కూడా ఓ కారణం. అదే తెలుపు, సిల్వర్ లేదా ఏదైనా లేత రంగు కార్లు తక్కువ సూర్యకాంతిని గ్రహించి ఎక్కువ ప్రతిబింబిస్తాయి.

### ఈ రంగులకు

తెలుపు, బూడిద, సిల్వర్ కలర్ కార్లకు ఏదైనా గీతలు, దుమ్ము పడినా ఎక్కువగా కనిపించదు. కానీ నలుపు, ఎరుపు వంటి ఇతర రంగుల వాహనాల్లో గీతలు, ధూళి వంటి వాటిని గుర్తించడం చాలా సులభం. లేత రంగులకు తక్కువ శ్రమ అవసరం. ముదురు రంగులకు బాడీ ప్యానెల్‌లను పాలిష్ చేయడానికి ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉంటుంది. ఎరుపు వంటి ప్రకాశవంతమైన రంగులు బీమా ప్రీమియంలను పెంచుతాయని ఒక సాధారణ అపోహ ఉంది. కానీ కారు రంగు దాని బీమాపై ఎలాంటి ప్రభావం చూపదు. బీమా కంపెనీలు శ్రద్ధ వహించే ఏకైక విషయం ఏమిటంటే, మీ వాహనం తయారీ, మోడల్, ఇతర విషయాలతోపాటు దాన్ని రిపేర్ చేయడానికి ఎంత ఖర్చవుతుందనే పలు విషయాలను మాత్రమే చూస్తారు.

### రీ సేల్

మరోవైపు కారు రంగు దాని పునఃవిక్రయం విలువపై కూడా ప్రభావం చూపిస్తుంది. చాలా మంది కొనుగోలుదారులు తెలుపు, బూడిద లేదా సిల్వర్ రంగు కార్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తారు. ఓ అధ్యయనం ప్రకారం నలుపు రంగు కార్లతో పోలిస్తే తెలుపు రంగు కార్లలో ప్రమాదాలు జరిగే అవకాశం 12 శాతం తక్కువ. తెలుపు తర్వాత క్రీమ్ లేదా పసుపు రంగు కార్లు సురక్షితమైనవిగా పరిగణించబడతాయి. అదే సమయంలో నలుపు రంగు కారులో ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వీటి తర్వాత బూడిద, సిల్వర్, నీలం రంగులు వస్తాయి.

## వామ్మో ఒక్క రోజులోనే ఇంత పెరిగిందా పండగకు ముందు భారీగా పెరిగిన బంగారం ధర

బంగారం ధరలకు రెక్కలొస్తున్నాయి. పండగలకు ముందు కాస్త దిగి వస్తుందోమోనని ఆశగా ఎదురు చూసిన మహిళలకు నిరాశ ఎదురవుతోంది. అయినా కొనుగోళ్లు మాత్రం తగ్గడం లేదు. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది గోల్డ్ ధర. నిన్న అంటే అక్టోబర్ 10వ తేదీన ఉదయం తులం బంగారం ధర రూ.76,640 ఉండగా, ప్రస్తుతం అంటే అక్టోబర్ 10వ తేదీ సాయంత్రం 4 గంటల సమయానికి తులం ధర రూ.77,400 వద్ద ఉంది. అంటే ఒక రోజులోనే 760 రూపాయల వరకు ఎగబాకింది. ప్రస్తుతం సాయంత్రం 4 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.70,950 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,400 ఉంది.



### 24 క్యారెట్ల బంగారం

24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఇతర లోహాలు కలిపి ఉండవు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం ఇతర విభిన్న స్వచ్ఛతలు ఉన్నాయి. వీటిని 24 క్యారెట్‌లతో పోల్చి కొలుస్తారు.

**22 క్యారెట్ల బంగారం:** ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారం మంచిది. ఇది 22 భాగాలు బంగారం, రెండు భాగాలు వెండి, నికెల్ లేదా ఏదైనా ఇతర లోహాలు ఉంటాయి. ఇతర లోహాలను కలపడం ద్వారా బంగారం గట్టిపడుతుంది. దీంతో ఆభరణాల తయారీకి అనుకూలంగా ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం 91.67 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. డిమాండ్, వడ్డీ వసూలు, ఆక్ట్రాయ్ ఛార్జీలు, రాష్ట్ర పన్నులు, బంగారు వ్యాపారులు, బులియన్ సంఘాలు, రవాణా ఖర్చులు, మేకింగ్ ఛార్జీలు వంటి వివిధ అంశాల కారణంగా బంగారం ధరలు నగరం నుండి నగరానికి మారవచ్చు. అన్ని నగరాల్లో ఒకే ధర ఉండకపోవచ్చని గుర్తించుకోండి. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి కోసం బంగారానికి చాలా డిమాండ్ ఉంది. ఇతర ఆర్థిక ఆస్తుల మాదిరిగానే బంగారం ధర కూడా హెచ్చుతగ్గులకు గురవుతుంది. దాని మార్కెట్ ధరను నిర్ణయించడంలో అతిపెద్ద అంశం డిమాండ్. అయితే, అనేక ఇతర అంశాలు కూడా ధరను ప్రభావితం చేయవచ్చు.

## ఆర్‌బిఐ చర్యలతో తగ్గనున్న హోమ్‌లోన్స్ వడ్డీ రేట్లు నిపుణులు చెప్పేది తెలిస్తే షాక్



భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఇటీవల తన కీలక వడ్డీ రేటును యథాతథంగా ఉంచింది. ముఖ్యంగా ఆర్‌బీఐ నిర్ణయం వల్ల దేశంలో హోమ్‌లోన్స్ ఈఎంఐ పెరుగుతుందా? అనే అనుమానాలు చాలా మందికి ఉంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలో హౌసింగ్ డిమాండ్‌ను పెంచడానికి ఆర్‌బీఐ తటస్థ వైఖరి అవలంభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరి 2023 నుంచి రెపో రేటు స్థిరంగా ఉన్నప్పటికీ మరో మూడు నుంచి ఆరు నెలల్లో సెంట్రల్ బ్యాంక్ రేటు మార్పు ఉండే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుత పండుగ సీజన్‌లో హౌసింగ్ డిమాండ్‌ను పెంచడానికి ఆర్‌బిఐ కీలక వడ్డీ రేట్లను తగ్గించాల్సి ఉందని తదుపరి సమావేశంలో రెపో రేటును తగ్గించే అంశాన్ని పరిగణించాలని నిపుణులు చెబతున్నారు. అయితే రెపో రేటు నిర్ణయం వల్ల హౌసింగ్ రంగం ఏ మాత్రం పుంజుకుంటుందో? అనే అంశంపై నిపుణుల అభిప్రాయాలను తెలుసుకుందాం. ఆర్‌బిఐ ‘తటస్థ వైఖరి’ వైపు వెళ్లడం ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో జాగ్రత్తగా ఉంటుందని బేసిక్ హోమ్ లోన్స్ అడిషనల్ సీఈఓ అతుల్ మోంగా పేర్కొన్నారు. ఈ మార్పు తక్కువ గృహ రుణ వడ్డీ రేట్లకు హామీ ఇవ్వనప్పటికీ ఇది భవిష్యత్ ద్రవ్యోల్బణం ధోరణులు, మొత్తం ఆర్థిక పనితీరు ఆధారంగా రేట్ల సవరణలకు సంభావ్యతను సృష్టిస్తుందని తెలిపారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉండి ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉంటే భవిష్యత్ సమావేశాల్లో ఆర్‌బిఐ రెపో రేట్లను తగ్గించే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. డిసెంబర్ 2024 నాటికి గృహ రుణ వడ్డీ రేట్లు తగ్గడం వల్ల ఈఎంఐలు కూడా తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. రియల్టర్ల సంఘం నరెడ్కో ప్రెసిడెంట్ జి.హరిబాబు కూడా ఆర్‌బీఐ తదుపరి ఎంపీసీ సమావేశంలో రేట్ల తగ్గింపును పరిశీలించాలని సూచిస్తున్నారు. గృహ రుణ రేట్లపై వాస్తవ ప్రభావం ఎక్కువగా బ్యాంకులు రుణగ్రహీతలకు వడ్డీరేట్ల కోతలను ఎంత వేగంగా పంపుతాయనే దానిపై ఆధారపడి ఉంటుందని, క్రెడిట్ డిమాండ్, వ్యక్తిగత బ్యాంక్ పాలసీలు వంటి అంశాలు కూడా ఈఎంఐల తగ్గింపు ప్రభావం చూపుతాయని వివరిస్తున్నారు.

### హోమ్ లోన్‌పై రెపో రేటు ప్రభావం ఇలా

#### రెపో రేటు తగ్గింపు

ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించినప్పుడు, వాణిజ్య బ్యాంకులు సెంట్రల్ బ్యాంక్ నుంచి రుణం తీసుకోవడం తక్కువ ఖర్చు అవుతుంది. ఈ తగ్గింపు తరచుగా బ్యాంకులు గృహ రుణాలతో సహా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి దారి తీస్తుంది. ఫలితంగా రుణగ్రహీతలు తక్కువ ఈఎంఐల (ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్) నుంచి ప్రయోజనం పొందుతారు. ఇది ఇంటి యాజమాన్యాన్ని మరింత సరసమైనదిగా చేస్తుంది.

#### రెపో రేటు పెంపు

మరోవైపు, ఆర్‌బిఐ రెపో రేటును పెంచితే బ్యాంకులు రుణం తీసుకునే ఖర్చు పెరుగుతుంది. దీన్ని భర్తీ చేయడానికి బ్యాంకులు సాధారణంగా గృహ రుణాలతో సహా తమ రుణ రేట్లను పెంచుతాయి. ఇది ఫ్లోటింగ్-రేటు లోన్‌లతో రుణగ్రహీతలకు అధిక ఈఎంఐలు, కొత్త రుణగ్రహీతలకు అధిక వడ్డీ రేట్లకు దారి తీస్తుంది.

## మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడిదారులకు అలెర్ట్ ఆ పెట్టుబడి కోసం ఖాతా తప్పనిసరి

భారతదేశంలో ఇటీవల కాలంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాలు మారాయి. పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్థిర ఆదాయ పథకాలు కాకుండా ఎక్కువ రాబడినిచ్చే వివిధ పథకాల్లో పెట్టుబడి పెడుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడి విషయానికి వస్తే వారి రాబడిని పెంచుకోవాలనుకునే వారికి అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని రకాల పెట్టుబడులకు కొన్ని రకాల ఖాతాలు అవసరమని చాలామంది అనుకుంటారు. అయితే వాస్తవంలో మాత్రం ప్రత్యేక ఖాతాలు అవసరం ఉండవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మొదటిసారి ఇన్వెస్ట్ చేస్తున్నా లేదా మీ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచాలని చూస్తున్న వారైతే మ్యూచువల్ ఫండ్స్‌లో అవాంతరాలు లేని పెట్టుబడి కోసం ఉన్న వివిధ ఎంపికలను అర్థం చేసుకోవడం చాలా అవసరమని పేర్కొంటున్నారు. మ్యూచువల్ ఫండ్ అనేది స్టాక్‌లు, బాండ్‌లు లేదా ఇతర సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి వివిధ పెట్టుబడిదారుల నుంచి డబ్బును సేకరిస్తుంది. ప్రతి పెట్టుబడిదారుడు వారి పెట్టుబడి ఆధారంగా మ్యూచువల్ ఫండ్ యూనిట్లను కలిగి ఉంటారు. ఈ నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడికి కీలకమైన డీ-మ్యాట్ ఖాతా అవసరమా? అని చాలా మందికి అనుమానం వస్తుంది. ఈ నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్స్‌లో డీ-మ్యాట్ ఖాతా అవసరమో? కాదో? ఓ సారి తెలుసుకుందాం.డీమ్యాట్ ఖాతా అంటే డీమెటీరియలైజ్డ్ అకౌంట్. స్టాక్‌లు, బాండ్‌లు, ఇతర ఆర్థిక సాధనాల వంటి సెక్యూరిటీల ఎలక్ట్రానిక్ హోల్డింగ్, ట్రేడింగ్ కోసం ఉపయోగించే ఒక ప్రత్యేకమైన ఆర్థిక ఖాతా. స్టాక్ మార్కెట్‌లో పాల్గొనడానికి, సెక్యూరిటీలలో వ్యాపారం చేయాలనుకునే పెట్టుబడిదారులకు ఈ ఖాతా అవసరం. ఈ నేపథ్యంలో మీకు డీమ్యాట్ ఖాతా లేకుంటే మీరు స్టాక్‌బ్రోకర్ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో ద్వారా ఖాతాను తెరవాల్సి ఉంటుంది. చాలా బ్రోకరేజ్ సంస్థలు డీమ్యాట్ ఖాతాతో పాటు ట్రేడింగ్ ఖాతాను అందిస్తాయి. ఇది మ్యూచువల్ ఫండ్‌లను కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. డీ-మ్యాట్ ఖాతాను సెటప్ చేసిన తర్వాత బ్రోకర్ ప్లాట్‌ఫారమ్‌కు లాగిన్ అవ్వాలి. అక్కడ మీకు అందుబాటులో ఉన్న ఎంపికల నుంచి మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మ్యూచువల్ ఫండ్‌ను ఎంచుకోవచ్చు.డీ-మ్యాట్ ఖాతా ద్వారా మీరు ఒకేసారి పెట్టుబడి పెట్టవచ్చు లేదా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ)ని ప్రారంభించవచ్చు. మ్యూచువల్ ఫండ్ యూనిట్లు మీ డీమ్యాట్ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. మీరు వాటిని బ్రోకర్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా పర్యవేక్షించవచ్చు. డీమ్యాట్ ఖాతాకు వార్షిక నిర్వహణ రుసుములు, లావాదేవీల రుసుములు, బ్రోకరేజ్ ఛార్జీలు ఉంటాయి. మీరు మ్యూచువల్ ఫండ్ ప్రొవైడర్ వెబ్‌సైట్ లేదా థర్డ్-పార్టీ యాప్‌లను ఉపయోగించి డీమ్యాట్ ఖాతా లేకుండా నేరుగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడితే ఇలాంటి చార్జీలు ఉండవు.



## ఓలాను ఆటాడుకుంటున్న కస్టమర్లు ఎందుకో తెలిస్తే షాకవుతారు

ఎలక్ట్రిక్ స్కూటర్లకు లభిస్తున్న ఆదరణ అందరికీ తెలిసిందే. ప్రతి ఒక్కరూ వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. వివిధ కంపెనీలకు చెందిన అనేక రకాల మోడళ్లు మార్కెట్ లో సందడి చేస్తున్నాయి. ఆధునాతన ఫీచర్లు, స్టైలిష్ లుక్ తో ఆకట్టుకుంటున్నాయి. మంచి రేంజ్, నాణ్యమైన పనితీరుతో ఆకట్టుకుంటున్నాయి. ఎలక్ట్రిక్ మార్కెట్ లో ఓలా కంపెనీ షేర్ కూడా ఎక్కువే. అయితే ఓలా స్కూటర్లు తరచూ మరమ్మతులు గురవుతున్నాయని, ఇబ్బందులను కలిగిస్తున్నాయని వాటిని కొనుగోలు చేసిన కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సోషల్ మీడియాలో కూడా అనే క పోస్టులు వస్తున్నాయి. ఇటీవల ఓ వ్యక్తి విడుదల చేసిన వీడియో వైరల్ మారింది.వీడియో లో కనిపించిన వ్యక్తి తెలిపిన వివరాల ప్రకారం.. అతడు ఓలా సర్వీసింగ్ సెంటర్ లో ఉన్నాడు. తన ఓలా స్కూటర్ ను రెండు నెలల క్రితం సర్వీస్ చేయడానికి ఇచ్చాడు. అతడి స్కూటర్ తో పాటు చాలా స్కూటర్లు ఆ సర్వీస్ సెంటర్ లో ఉన్నాయి. రిపేరు కోసం వచ్చిన వాటినన్నంటినీ చాలా ఇరుకుగా పార్కింగ్ చేశారు. ఓలా స్కూటర్ల వల్ల కస్టమర్లు పడుతున్న ఇబ్బందులకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. సర్వీసింగ్ కు ఇచ్చిన స్కూటర్లు నెలల తరబడి అక్కడే ఉండిపోవడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు.




### అనేక ఇబ్బందులు..

అక్కడే ఉన్న మరో ఓలా కస్టమర్ కూడా వీడియోలో తన ఆవేదనను వెల్లడించాడు. స్కూటర్ ను కొనుగోలు చేసి తాను చాలా ఇబ్బందులు పడుతున్నట్టు వాపోయాడు. తన బండికి కొన్నిసార్లు షాకర్ పనిచేయడం లేదని, మొత్తం రీసెట్ అవుతుందన్నారు. ఒక్కోసారి అకస్మాత్తుగా ఆగిపోవడం వల్ల రెండు సార్లు ప్రమాదం బారిన పడ్డానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఓలా స్కూటర్ కొనుగోలు చేయాలనుకునే వారు మరోసారి పునరాలోచించుకోవాలని హితవు పలికాడు. కొత్త స్కూటర్ కోసం దాదాపు రూ.లక్ష వరకూ ఖర్చవుతుంది కాబట్టి తెలివైన నిర్ణయం తీసుకోవాలని సలహా ఇచ్చాడు.

### పోస్టుల యుద్ధం..

ఓలా స్కూటర్ల సమస్యలు, సర్వీసింగ్ సెంటర్ల ముందు బారులు తీరిన వాహనాల ఫొటోలు తరచూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ స్కూటర్ల వల్ల ఖాతాదారులు పడుతున్న ఇబ్బందులను ఇవి తెలియజేస్తున్నాయి. ఓ సర్వీసింగ్ ముందు రిపేర్ కోసం వచ్చి, దుమ్ముతో అధ్వానంగా ఉన్న ఓలా స్కూటర్ల ఫొటోను హాస్యనటుడు కునాల్ కమ్రా పోస్టు చేశాడు. దానిపై ఓలా సీఈవో భవీష్ అగర్వాల్ స్పందించాడు. డబ్బులు తీసుకుని కమ్రా ఆ పోస్టు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడిచింది.

### ఓలా స్టాక్ ధర పతనం..

ఏదిఏమైనా ఓలా స్కూటర్ల పనితీరు సక్రమంగా లేక ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో ఇష్టంగా కొనుగోలు చేసిన వాహనం పనిచేయకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఓలా స్టాక్ లపై కూడా ప్రభావం చూపింది. వాటి ధర కూడా తగ్గటానికి కారణమైంది.

# 'వేట్టయాన్' మూవీ రివ్యూ




### నటీనటులు:

రజినీకాంత్-అమితాబ్ బచ్చన్-రానా దగ్గుబాటి-ఫాహద్ ఫాజిల్-మంజు వారియర్-రితికా సింగ్-దుషారా విజయన్-రావు రమేష్-కిషోర్-అభిరామి తదితరులు

**సంగీతం: అనిరుధ్ రవిచందర్**

**ఛాయాగ్రహణం: ఎస్.ఆర్.కదిర్**

**నిర్మాత: సుభాస్కరన్ రచన- టీజీ జ్ఞానవేల్-కృత్తిక**

### దర్శకత్వం:

టీజీ జ్ఞానవేల్ గత ఏడాది 'జైలర్' మూవీతో బ్లాక్ బస్టర్ కొట్టారు సూపర్ స్టార్ రజినీకాంత్. ఆ తర్వాత ఆయన ప్రత్యేక పాత్రలో నటించిన 'లాల్ సలాం' నిరాశపరిచింది. ఇప్పుడాయన మళ్లీ లీడ్ రోల్ చేసిన మూవీ 'వేట్టయాన్'. 'జై భీమ్'తో మంచి గుర్తింపు సంపాదించిన టీజీ జ్ఞానవేల్ రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

### కథ:

తమిళనాడులోని కన్యాకుమారిలో ఎస్పీగా పని చేసే అథియన్ (రజినీకాంత్)కు ఎన్ కౌంటర్ స్పెషలిస్టుగా దేశంలోనే గొప్ప పేరుంటుంది. సమాజానికి హానికరమైన నేరస్థులను ఆయన తనదైన శైలిలో ఏరి పారేస్తుంటాడు. చట్టం కంటే మనస్సాక్షిని నమ్మే అథియన్ కు తాను చేసే ఎన్ కౌంటర్ల విషయంలో పశ్చాత్తాపం ఏమీ ఉండదు. అథియన్ చేసిన ఒక గంజాయి స్మగ్లర్ ఎన్ కౌంటర్ కు సహకరించిన శరణ్య అనే ఉపాధ్యాయురాలు తర్వాత దారుణ హత్యకు గురవుతుంది. ఆమెను చంపింది గుణ అనే వ్యక్తి అని ఆధారాలుండడంతో అథియన్ అతణ్ని ఎన్ కౌంటర్ చేస్తాడు. కానీ ఈ ఎన్ కౌంటర్ మీద విచారణ జరిపిన జడ్జి సత్యదేవ్ (అమితాబ్) కొన్ని సంచలన విషయాలు బయటికి తీస్తాడు. దీంతో అథియన్ తొలిసారి పశ్చాత్తాప పడే పరిస్థితి వస్తుంది.. ఇంతకీ సత్యదేవ్ వెలికి తీసిన విషయాలేంటి.. దాని వల్ల అథియన్ ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నాడు.. చివరికి ఈ కేసు సంగతి ఏమైంది.. ఈ విషయాలన్నీ తెర మీదే చూడాలి.

### కథనం-విశ్లేషణ:

స్టార్ల అవసరం లేని కథలు కొన్ని ఉంటాయి. స్టార్లు మాత్రమే చేయాల్సిన కథలూ కొన్ని ఉంటాయి. ఐతే స్టార్లు ఇమేజ్ ఛట్రం నుంచి బయటికి వచ్చి మామూలు కథల్లోనూ నటిస్తూ వాటి రీచ్ పెంచే ప్రయత్నం చేస్తుండడం గత కొన్నేళ్ల నుంచి చూస్తున్న మంచి పరిణామం. టీజీ జ్ఞానవేల్ అనే అభిరుచి ఉన్న దర్శకుడితో సూర్య లాంటి స్టార్ హీరో ఇమేజ్ వ క్కన పెట్టి 'జై భీమ్' అనే ఓ గొప్ప కథలో నటించడం వల్ల దాని రీచ్ ఎంతగానో పెరిగింది. ఆ ప్రయోగం ఫలించడం సూపర్ స్టార్ రజినీకాంత్ లోనూ అదే దర్శకుడితో పని చేయడానికి ఉత్సాహం కలిగింది. వీరి కలయికలో వచ్చిన 'వేట్టయాన్'లోనూ 'జై భీమ్' తరహాలోనే సామాజిక అంశాలతో ముడిపడ్డ ఓ మంచి కథనే చెప్పడానికి ప్రయత్నించాడు జ్ఞానవేల్. ఐతే రజినీ సూర్య లాంటి స్టార్ కాదు మరి. ఎంత వద్దనుకున్నా బయటికి రాలేని ఇమేజ్ ఛట్రం రజినీది. అందుకే కమర్షియల్ హంగులు జోడించక తప్పలేదు. అవి సినిమాలో సింక్ కాలేదని చెప్పలేం. అలా అని అవి పేలిపోయాయనీ చెప్పలేం. ఇక కథ విషయానికి వస్తే చెప్పాలనుకున్న పాయింట్ మంచిదే అయినా.. అది 'జై భీమ్' తరహాలో ప్రేక్షకులను కదిలించే స్థాయిలో లేకపోయింది. ఒక మర్డర్ ఇన్వెస్టిగేషన్ చుట్టూ నడిచే థ్రిల్లర్ సినిమాలా ఆసక్తికరంగా నడిచే 'వేట్టయాన్' ఆపై సామాజిక అంశాల వైపు మళ్లి.. ఒక దశ దాటాక ప్రీచీగా తయారై.. చివరికి మామూలు సినిమాలా ముగుస్తుంది. చట్టం కంటే మనస్సాక్షిని నమ్మే ఓ పోలీస్ అధికారి ఎన్నో ఎన్ కౌంటర్లు చేస్తాడు. కానీ అవేవీ పేరు కోసం చేసినవి కాదు. వాటి విషయంలో గర్వపడడు కూడా. అదే సమయంలో ఏ ఒక్క ఎన్ కౌంటర్ విషయంలో పశ్చాత్తాపం ఉండదు. ప్రతి ఎన్ కౌంటర్ విషయంలో తాను సమాధాన పడ్డాకే పని పూర్తి చేస్తాడు. అలాంటి అధికారి ఒక నిరపరాధిని అన్యాయంగా చంపేస్తే? ఆయనలో పశ్చాత్తాప భావం మొదలైతే..? ఇదే 'వేట్టయాన్' పాయింట్. కాన్ఫ్లిక్ట్ పాయింట్ దగ్గర 'వేట్టయాన్' ప్రేక్షకులకు మంచి హై ఇస్తుంది. అక్కడి వరకు కథ చాలా పకడ్బందీగా కూడా నడుస్తుంది. కానీ ఆ తర్వాత ఆ బిగి లేకపోవడం.. ఆసక్తి సన్నగిల్లిపోవడమే 'వేట్టయాన్' సమస్య. ప్రథమార్ధం వరకు మాత్రం 'వేట్టయాన్' మంచి టెంపోతో నడుస్తుంది. కథ ఎలాంటిదైనా రజినీ సినిమా అంటే విపరీతమైన బిల్డప్పులు.. ఎలివేషన్లు మామూలే. ఈ కథలో అవి సింక్ కాకపోయినా.. కథ చెడని విధంగా అక్కడక్కడా ఎలివేషన్లు ఇస్తూ.. బలంగానే కథను చెప్పే ప్రయత్నం చేశాడు జ్ఞానవేల్. ఎన్ కౌంటర్ స్పెషలిస్టుగా హీరో పాత్ర పరిచయానికి ఒక ఎపిసోడ్ కేటాయించి.. ఆ తర్వాత అసలు కథలోకి వెళ్లిపోయాడు. దుషారా విజయన్ చేసిన శరణ్య పాత్ర ప్రవేశంతో ఒక ఇంటెన్స్ మూవీని చూస్తున్న భావన మొదలవుతుంది. ఆమె సాయంతో హీరో ఓ స్మగ్లర్ ను ఎన్ కౌంటర్ చేయడం.. కానీ చివరికి ఆ అమ్మాయే చనిపోవడం.. దాని చుట్టూ మిస్టరీ.. దాన్ని పోలీసులు ఛేదించి హంతకుడిని చంపడం.. మళ్లీ అనూహ్యంగా కథ మలుపు తిరిగి పీటముడి బిగుసుకోవడం.. ఇలా 'వేట్టయాన్' రసవత్తరంగా నడుస్తుంది. అమితాబ్ బచ్చన్ పాత్రకు నిండుదనాన్ని తీసుకొస్తూ.. ఆ క్యారెక్టర్ ద్వారా కథలో కీలక మలుపు రావడం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇంటర్వెల్ సమయానికి కథ రసకందాయంలో పడ్డట్లు కనిపిస్తుంది. ఐతే ద్వితీయార్ధంలో చిక్కుముడులు కొంచెం వీడే వరకు ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేసే 'వేట్టయాన్' ఆ తర్వాత మాత్రం సాధారణంగా మారిపోతుంది. అసలు విలన్ ఎవరో వెల్లడైన దగ్గర్నుంచి కథను సాధారణంగా నడిపించాడు దర్శకుడు. అప్పటిదాకా థ్రిల్లర్ స్టయిల్లో ఆసక్తికరంగా నడిచే 'వేట్టయాన్' ఆ తర్వాత ఓ సామాజిక సమస్య చుట్టూ ప్రీచీగా తయారవుతుంది. ఎంచుకున్న సమస్య ముఖ్యమైందే అయినా.. ఇక్కడ విలన్ చేసిన స్కామ్ మీద నడిపిన డ్రామా మాత్రం సాధారణంగా అనిపిస్తుంది. ఈ ఫార్మాట్లో చాలా కథలు చూసి ఉండడం వల్ల ఒక దశ దాటాక ప్రేక్షకుల్లో ఆసక్తి సన్నగిల్లిపోతుర్ది. ఈ కథ రజినీ స్థాయికి చిన్నదిగా అనిపిస్తుంది. అమితాబ్ సైతం ఒక దశ దాటాక నామమాత్రంగా మారిపోయారు. మిగతా నటుల ప్రాధాన్యమూ తగ్గిపోయింది. సినిమా మొదలైన.. ఒక దశ వరకు నడిచిన తీరుకు.. చివరికి ముగిసిన తీరుకు పొంతన ఉండదు. జ్ఞానవేల్ 'జై భీమ్'లో ఒక కేసు చుట్టూనే కథను నడిపినా.. ఒక పెద్ద సమస్యను చర్చించిన ఫీలింగ్ కలుగుతుంది. కథలోని ఎమోషన్ ప్రేక్షకులను బలంగా తాకుతుంది. కానీ 'వేట్టయాన్' మాత్రం ఆ ఫీలింగ్ ఇవ్వదు. అలా అని దర్శకుడి ప్రయత్నాన్ని తక్కువ చేయలేం. అతను ఈసారి కూడా ఓ మంచి కథనే చెప్పాలని చూశాడు. రజినీని కొత్తగా ప్రెజెంట్ చేశాడు. ప్రథమార్ధంలో బిగి చూపించాడు. కొన్ని చోట్ల మెరుపులు మెరిపించాడు. కానీ ఓవరాల్ గా మాత్రం ఒక పకడ్బందీ సినిమాను అందించలేకపోయాడు. ఒకసారి చూడ్డానికి ఢోకా లేని.. 'జస్ట్ ఓకే' అనిపించే సినిమా ఇది.




నటీనటులు:

సూపర్ స్టార్ ఇందులో కొత్తగా కనిపిస్తారు. ఆయన స్టయిల్లో ఓవర్ ద టాప్ ఎలివేషన్లు లేవు కానీ.. అక్కడక్కడా అభిమానులను అలరించే సీన్లు పడ్డాయి. చాలా వరకు కథతో పాటు సాగడానికే ప్రాధాన్యమిచ్చారు రజినీ. ఆయన స్టార్ పవర్ తో పాటు పెర్ఫామెన్స్ కూడా కనిపిస్తుంది ఇందులో. కొన్ని మామూలు సీన్లను కూడా సూపర్ స్టార్ ఆకర్షణీయంగా మార్చారు. అమితాబ్ బచ్చన్ జడ్జి సత్యదేవ్ పాత్రకు నిండుదనం తీసుకొచ్చారు. తెరపై మిగతా పాత్రల్లాగే.. ప్రేక్షకులు కూడా ఆయన కనిపించినపుడల్లా అలెర్ట్ అవుతారు. ఇంటర్వెల్ సీన్లో ఆయన ఆరా కనిపిస్తుంది. కానీ తర్వాత ఆ పాత్ర ప్రాధాన్యం తగ్గిపోయింది. సినిమాలో రజినీని మించి కీలక పాత్ర అంటే.. దుషారా విజయన్ దే. ఆమె నటన కూడా ఆకట్టుకుంటుంది. ఎక్కువగా సీరియస్-టిపికల్ రోల్స్ చేసే ఫాహద్ ఫాజిల్.. ఈ సినిమాలో సాధారణంగా కనిపిస్తూ వినోదం పంచే పాత్రలో నటించాడు. తన పెర్ఫామెన్స్ బాగుంది. నెగెటివ్ పాత్రలో రానా దగ్గుబాటి ఆకట్టుకున్నాడు. రజినీ ముందు అతను దీటుగా నిలబడ్డాడు. రజినీ భార్య పాత్రలో మంజు వారియర్ కనిపించిన కొన్ని సీన్లలో మెప్పించింది. రితిక సింగ్.. కిషోర్ పోలీస్ పాత్రల్లో ఓకే అనిపించారు. అభిరామి పర్వాలేదు.

### సాంకేతిక వర్గం:

అనిరుధ్ రవిచందర్ సంగీతం మరీ హై ఇవ్వదు. అలా అని నిరాశపరచనూ లేదు. మనసిలాయే పాట బాగుంది. ఇంకో పాట యావరేజ్. బ్యాగ్రౌండ్ స్కోర్ బాగానే సాగింది. రజినీ ఎలివేషన్ సీన్లలో అనిరుధ్ ఎప్పట్లాగే డ్యూటీ చేశాడు. మిగతా స్కోర్ కొంచెం మామూలుగా అనిపిస్తుంది. కదిర్ ఛాయాగ్రహణం బాగుంది. విజువల్ గా సినిమా ఆద్యంతం ఆకట్టుకుంటుంది. నిర్మాణ విలువలూ బాగున్నాయి. రైటర్ కమ్ డైరెక్టర్ టీజీ జ్ఞానవేల్ 'జై భీమ్' తర్వాత తనపై పెరిగిన అంచనాలను అందుకోలేకపోయాడు. కానీ తన ప్రయత్నం మాత్రం మెచ్చదగిందే. రజినీని ఈ కథలోకి తీసుకురావడం ద్వారా ఆయన్ని కొత్తగా ప్రెజెంట్ చేయడమే కాక.. కథకు రీచ్ పెంచగలిగాడు కానీ.. దాని వల్ల కథ పలుచన అయిపోయిన ఫీలింగ్ కలుగుతుంది. కథను చెప్పడంలో 'జై భీమ్' తరహాలో చివరి వరకు ఒకే తీవ్రతను జ్ఞానవేల్ ఇందులో చూపించలేకపోయాడు. ప్రథమార్ధం ఇన్వెస్టిగేషన్ డ్రామాను నడపడంలో చూపించిన నైపుణ్యాన్ని.. ద్వితీయార్ధంలో సమస్యను చెప్పడంలో ప్రదర్శించలేకపోయాడు. అతను ఎంచుకున్న టాపిక్ ప్రీచీగా.. కొంచెం బోరింగ్ గా తయారైంది.

**చివరగా: వేట్టయాన్.. లేచి పడ్డాడు**

**రేటింగ్ - 2.5/5**



# ఘాటు ఫోజుల్లో క్యూటీ బ్యూటీ లా!

అటుపై నటసింహ బాలయ్య సహకారంతో అతని మూడు చిత్రాల్లో ఛాన్సులందుకుంది. అవకాశాలు వస్తే ఒకే భాషలో కొనసాగాలి లేదంటే? మల్టీలాంగ్వేజెస్ ని టార్గెట్ చేయాలి. ఇలా చేయగల్గేది అతి కొద్ది మంది భామలే. అందులో సోనాల్ చౌహాన్ అనే యూపీ బ్యూటీ ఒకరున్నారని తప్పక గుర్తించాలి. అవును అమ్మడు కెరీర్ అలాగే ప్లాన్ చేసుకుని ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపిస్తుంది. 'జన్నత్'తో బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై రెయిన్ బో టాలీవుడ్ లోనూ లాంచ్ అయింది. అటుపై నటసింహ బాలయ్య సహకారంతో అతని మూడు చిత్రాల్లో ఛాన్సులందుకుంది. అవిగాక ఇంకొన్ని తెలుగు సినిమాలు చేసింది. కానీ నటిగా ఇక్కడ బిజీ కాలేదు. అదే సమయంలో ఇతర భాషల్లోనూ అంది వచ్చిన అవకాశాలు చేజార్చుకోలేదు. కోలీవుడ్..బాలీవుడ్ లోనూ సినిమాలు చేసింది. వచ్చిన ఛాన్స్ మిస్ చేయకూడదు అన్న కోణంలో అమ్మడు ఏ భాషని విడిచిపెట్టలేదు. ఇటీవలే బెంగాలీకి వెళ్లింది. అక్కడ డార్ద్ అనే సినిమా చేసింది. ఇలా సోనాల్ కెరీర్ లో గ్యాప్ లు లేకుండా చూసుకుంటుంది. ఆ రకంగా సోనాల్ పదేళ్లకు పైగా జర్నీని దిగ్విజయంగా పూర్తిచేసింది. అలాగే అమ్మడు సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్ గా ఉంటుంది. కొత్త కొత్త ఫోటోలతో కుర్రకారుని ఆకర్షిస్తుంది. తాజాగా అమ్మడు మరో హాట్ పిక్ తో నెటి జనుల ముందుకొచ్చేసింది. అమ్మడు డిజైనర్ దుస్తుల్లో స్కిన్ షో హైలైట్ చేసింది. సోనాల్ అలంకరణ, మ్యాకప్ మరింత అందంగా తీర్చిదిద్దాయి. పెదాలపై సన్నని నవ్వు ఫేస్ కి మరింత గ్లోసీ తీసుకొచ్చింది. ఔట్ ఫిట్, చెవి దిద్దులు అంతే ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది.

# చిరంజీవి క్లాష్ లో రామ్ చరణ్..?

మరోవైపు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ చిత్రాన్ని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేస్తామని నిర్మాతలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. మరోవైపు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ చిత్రాన్ని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేస్తామని నిర్మాతలు తెలిపారు. దీంతో నెల రోజుల గ్యాప్ లో మెగా తండ్రీ కొడుకుల సినిమాలు వస్తున్నాయని అభిమానులు ఖుషీ అయ్యారు. అయితే ఇప్పుడు ఈ సినిమాల విడుదల తేదీలు మారే అవకాశం ఉందంటూ గాసిప్స్ వినిపిస్తున్నాయి. టాప్ 4లోనే.. శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'గేమ్ ఛేంజర్' సినిమా చాలా కాలంగా నిర్మాణంలోనే ఉంది. ఎట్టకేలకు షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ సినిమాని క్రిస్మస్ సీజన్ లో థియేటర్లలోకి తీసుకొస్తామని నిర్మాత దిల్ రాజు స్వయంగా తెలిపారు. రీసెంట్ గా అక్కినేని నాగార్జున అడిగితే 'బిగ్ బాస్' వేదిక మీద కూడా ఇదే చెప్పారు. దీంతో డిసెంబర్ 20 లేదా డిసెంబర్ 25న రావొచ్చని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పుడు ఈ సినిమాకు మరో కొత్త రిలీజ్ డేట్ వినిపిస్తోంది. 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని 2025 సంక్రాంతి బరిలో దించబోతున్నారనే టాక్ సోషల్ మీడియాలో నడుస్తోంది. ఎందుకంటే 'విశ్వంభర' సినిమా పండక్కి రాకపోవడమే అనే మాట గట్టిగా వినిపిస్తోంది. చిరంజీవి చిత్రాన్ని జనవరి 10న విడుదల చేస్తామని షూటింగ్ స్టార్ట్ చేసినప్పుడే ప్రకటించారు. కానీ ఇప్పుడు డిజిటల్ ఒప్పందాల కారణంగా పొంగల్ రేసు నుంచి తప్పుకోనుందని అంటున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ మంచి రేటుకు డిజిటల్ రైట్స్ కోట్ చేస్తున్నప్పటికీ, జనవరి స్లాట్ ఖాళీ లేకపోవడంతో ఈ సినిమాని సమ్మర్ లో రిలీజ్ చేయాలనే కండిషన్ పెడుతున్నారట. ఈ విషయం మీద మేకర్స్ ఓటీటీ సంస్థతో చర్చలు జరుపుతున్నారట. ఎంతవరకు వెళ్లిందంటే..

ఒకవేళ 'విశ్వంభర' సినిమా సంక్రాంతి రేసు నుండి తప్పుకుంటే, అదే తేదీకి 'గేమ్ ఛేంజర్' ను తీసుకోవాలని దిల్ రాజు ఆలోచిస్తున్నారట. ఈ అంశం మీదనే చిరంజీవి, యూవీ నిర్మాతలతో చర్చిస్తారని టాక్ వినిపిస్తోంది. కాకపోతే ఇక్కడ విషయం ఏంటంటే, పొంగల్ కు ప్లాన్ చేసిన వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి దిల్ రాజే నిర్మాత. అలానే సంక్రాంతికి రావాలని అనుకుంటున్న బాలకృష్ణ డిస్ట్రిబ్యూటర్ కూడా ఆయనే. కాబట్టి క్లాష్ లేకుండా మూడు సినిమాలకు థియేటర్లు సర్దుబాటు చేసుకునేలా రిలీజ్ డేట్లు ఫిక్స్ చేసుకోవాల్సి ఉంటుంది. 'గేమ్ ఛేంజర్' సినిమా సంక్రాంతికి షిఫ్ట్ అయిపోతే మాత్రం మరికొన్ని చిత్రాల విడుదల తేదీల్లో మార్పులు జరుగుతాయి. క్రిస్మస్ కి కొన్ని మీడియం రేంజ్ చిత్రాలు షెడ్యూల్ చేసే అవకాశం ఉంది. ఏదేమైనా 'విశ్వంభర', 'గేమ్ ఛేంజర్' సినిమాల కొత్త విడుదల తేదీల గురించి దసరా తర్వాత ఒక స్పష్టత వస్తుందని అనుకుంటున్నారు. వచ్చే సంక్రాంతికి రెండిటిలో ఏ సినిమా వచ్చినా మెగా ఫ్యాన్స్ కు పండగే. చూద్దాం ఏం జరుగుతుందో.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559